


వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 23, ఫిబ్రవరి 2026 16 పేజీలు


# దేవాదుల అభివృద్ధికి సీఎం వరాలు



## భూసేకరణకు రూ.600 కోట్లు... పనులు వేగవంతం చేయాలని ఆదేశం

### ములుగుకు సాగునీటి బాట

లక్ష్మీపురం లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణ

కొత్త లిఫ్ట్‌కు ప్రతిపాదన

2లో

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త : రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం రేవంత్ రెడ్డి దేవాదుల ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. దేవాదుల ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించిన సందర్భంగా అధికారులతో సమీక్ష నిర్వహించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జూన్ 2లోపు భూసేకరణ పూర్తి చేసేందుకు రూ.600 కోట్లు మంజూరు చేస్తామని ముఖ్య మంత్రి ప్రకటించారు. భూసేకరణలో ఆలస్యం జరగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భూసే కరణ జాప్యం కారణంగా ప్రాజెక్టు పనులు నిలిచిపోవడానికి అవకాశం ఇవ్వబోమని స్పష్టం చేశారు.ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని అంచనాలను సమగ్రంగా సిద్ధం చేసి బడ్జెట్‌లో ప్రతిపాదించాలని అధికారులకు సూచించారు.



## నూతన పాలకవర్గానికి
# సమస్యల సవాళ్లు

- వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలో తిష్టవేసిన కష్టాలు..
- అందనంత దూరంలో డివిజన్ అభివృద్ధి..
- ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా కనబడని పురోగతి..
- అభివృద్ధి కోసం ఎదురు చూస్తున్న డివిజన్ కేంద్రం..

2లో

వర్ధన్నపేట, ప్రభాతవార్త : మున్సిపల్ ఎన్నికల నగారా ముగిసి, నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కార్యవర్గం పదవీ బాధ్యతలు చేపట్టారు. అయితే, వీరికి అభినందనల కన్నా ముందుగా పట్టణంలోని దశాబ్దాల సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలంటే నూతన పాలకవర్గం తక్షణమే పలు అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరం కనిపిస్తోంది.



వరంగల్ సిటి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త మామునూరు ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణ కోసం నక్కలపల్లి, గుంటూరు పల్లి, గాడి పెల్లి గ్రామాల నుంచి దాదాపు 255 ఎకరాల వ్యవసాయ భూములను రాష్ట్ర ప్రభుత్వం సేకరించారు. రైతుల నుండి భూములను సేకరించే క్రమంలో ఎన్నో ఆటాంకాలు,అగచాట్లు ఎదుర్కొన్న పరిస్థితులు ఉన్నాయి. ఈ క్రమంలో ఎన్నో ఒడిదుడుకుల మధ్య గ్రామాల్లో భూములు కోల్పోయిన భూ భాదితులకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం చెల్లించ సాగింది. వారి లో భూములు కోల్పోయిన కొంత మంది రైతులకు భూ హక్కుల పై అధికార, అనాదికార కు సంబంధించిన చిక్కుముడుల పరిష్కారం కోసం కొత్త రూల్స్ పెట్టడంతో లక్షలు చేతులు మారాయి. ఎయిర్ పోర్ట్ భూముల పరిహారం కింద పైసలు పొందిన రైతుల కుటుంబాలు సంతోషంగా ఉంటే, ఇంకొంతమంది రైతులకు రావాల్సిన పరిహారం కోసం ఉసురు మనేలా ఆఫీస్ ల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.


# చెరువు పైసల పంపకాల్లో గందరగోళం..!


ఎయిర్ పోర్ట్ కింద కోల్పోయిన చెరువుకు పైసలు విడుదల

చెరువుకు పరిహారం మూడు కోట్ల పైనే అంటూ ప్రచారం

అధికారుల పేరుతో పైసలు నొక్కే ప్రయత్నంలో పెద్దమనుసులు

లంచాలు ఎవరికెంతిస్తున్నారో చెప్పాలంటూ గ్రామస్తుల నిలదీత






2లో

# నూతన పాలకవర్గానికి సమస్యల సవాళ్లు

**వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలో తిష్టవేసిన కష్టాలు..**

**అందనంత దూరంలో డివిజన్ అభివృద్ధి..**

**ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా కనబడని పురోగతి..**

**అభివృద్ధి కోసం ఎదురు చూస్తున్న డివిజన్ కేంద్రం..**

**వర్ధన్నపేట/ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికల నగారా ముగిసి, నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కార్యవర్గం పదవీ బాధ్యతలు చేపట్టారు. అయితే, వీరికి అభినందనల కన్నా ముందుగా పట్టణంలోని దశాబ్దాల సమస్యలు ఖిస్వాగతంఖి పలుకుతున్నాయి. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలంటే నూతన పాలకవర్గం తక్షణమే పలు అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరం కనిపిస్తోంది.

## సమస్యల స్వాగతం

సమస్యల్లో ప్రధానంగా రానున్న వేసవి కాలం కావడం త్రాగునీరు, ముఖ్యంగా డీసీ తండా, నీలగిరి స్వామి తండా, గుబ్బేటి తండా, భవానికుంటా తండా, బండ తండాలలో మిషన్ భగీరథ నీరు 3 రోజులకు ఒకసారి మాత్రమే వస్తోందని గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే కొనసాగితే రానున్న వేసవి కాలంలో అనేక ఇబ్బందులు పడాలని మిషన్ భగీరథ అధికారులు నిర్లక్ష్యం వీడి పనులు చేసే విధంగా పాలక వర్గం ముందుకు సాగాలని ప్రజల కోరుతున్నారు.

## అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

పట్టణంలోని అనేక వార్డుల్లో మురుగునీరు రోడ్లపైనే ప్రవహిస్తోందని స్థానిక ప్రజలు చెబుతున్నారు. సరైన డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటు చేయాలని అనేక వార్డుల్లో సీజనల్ వ్యాధులు సోకె ప్రమాదం ఉంటుంది వీటిపై దృష్టి సారించాలని సూచిస్తున్నారు. గుంతలమయమైన రోడ్లు అమృత్ పథకాన్ని శాపంగా మార్చారని హెచ్చరిస్తున్నారు. అమృత్ పథకంలో భాగంగా త్రాగునీటి పైప్‌లైన్ల కోసం జేసీబీలతో తవ్విన రోడ్లను అలాగే వదిలేయడం వల్ల వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడ్డ సందర్భాలు ఎన్నో ఉన్నాయని గుర్తు చేస్తున్నారు. జాతీయ రహదారిపై చెత్త కుప్పలు డంపింగ్ యార్డులు, చెత్త సేకరణకు మున్సిపల్ వాహనాలు రాకపోవడం జాతీయ రహదారి 563 పక్కనే చెత్త పేరుకుపోవడం, పట్టణ శివారు ప్రాంతాల్లో రాత్రి వేళల్లో అంధకారం నెలకొందని దీనివల్ల దొంగతనాలు, ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేస్తున్నారు.

## కోతులు వీధి కుక్కల బెడద

పట్టణ కేంద్రంలో గత కొంతకాలంగా కోతుల స్వైరవిహారం పెరిగిపోయిందని బాధితులు ఆరోపిస్తున్నారు. ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారని పిల్లలను పాఠశాలకు పంపే క్రమంలో దాడులు జరిగాయాని గుర్తు చేస్తున్నారు. ముఖ్యంగా రహదారిపై నెలకొన్న కిరాణం దుకాణాలు కావొచ్చు, చిరు వ్యాపారులు కావొచ్చు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారు. వీటి నియంత్రణకు నూతన పాలకవర్గం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కోరుతున్నారు.

## పబ్లిక్ టాయిలెట్లు

మార్కెట్ ప్రాంతంలో, బస్టాండ్ ఇతర నగర ప్రాంతాల్లో మహిళల కోసం సురక్షితమైన, శుభ్రమైన పబ్లిక్ టాయిలెట్ల కొరత ఉందని పర్యాటకులు చెబుతున్నారు. నిర్మించిన టాయిలెట్స్ ఉపయోగంలోకి తేవడంలో అధికారులు విఫలం అయ్యారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీటిని తక్షణమే ప్రజా అవసరార్ధం ఉపయోగంలోకి తేవాల్సిన అవసరం ఉందని అంటున్నారు. దుర్గంధంతో ప్రయాణికుల ఇబ్బందులు బస్టాండ్ ప్రాంగణంలో నానాటికి రద్దీ పెరుగుతున్న క్రమంలో చీకటి పడితే దుర్గంధం వల్ల ప్రయాణికులు ఉండలేని పరిస్థితి ఏర్పడుతుందని వాపోతున్నారు.

## పార్కులు ఆట స్థలాలు

పెరుగుతున్న పట్టణ వ్యవస్తీకరణకు అనుగుణంగా పిల్లల కోసం పార్కులు, యువత కోసం క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు హెయాలన్న డిమాండ్లు ఉన్నాయి. నూతన పాలక వర్గానికి ఓట్లు వేసి ఆశీర్వదించిన ప్రజలు ఇప్పుడు నూతన పాలకవర్గం చేసే పనుల ద్వారా మార్పును కోరుకుంటున్నారు. మాటలతో కాకుండా అభివృద్ధి దిశగా ప్రయాణించాలని డివిజన్ ప్రజలు కోరుకుంటున్నారు.



# చెరువు పైసల పంపకాల్లో గందరగోళం

**ఎయిర్ పోర్ట్ కింద కోల్పోయిన చెరువుకు పైసలు విడుదల**

**చెరువుకు పరిహారం మూడు కోట్ల పైనే అంటూ ప్రచారం**

**అధికారుల పేరుతో పైసలు నొక్కె ప్రయత్నంలో పెద్దమనుసులు**

**లంచాలు ఎవరికెంతిస్తున్నారో చెప్పాలంటూ గ్రామస్తుల నిలదీత**

**వరంగల్ సిటి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త** మామునూరు ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణ కోసం నక్కలపల్లి, గుంటూరు పల్లి, గాడి పెల్లి గ్రామాల నుంచి దాదాపు 255 ఎకరాల వ్యవసాయ భూములను రాష్ట్ర ప్రభుత్వం సేకరించారు. రైతుల నుండి భూములను సేకరించే క్రమంలో ఎన్నో ఆటాంకాలు,అగచాట్లు ఎదుర్కొన్న పరిస్థితులు ఉన్నాయి. ఈ క్రమంలో ఎన్నో ఒడిదుడుకుల మధ్య గ్రామాల్లో భూములు కోల్పోయిన భూ భాదితులకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం చెల్లించ సాగింది. వారి లో భూములు కోల్పోయిన కొంత మంది రైతులకు భూ హక్కుల పై అధికార, అనాదికార కు సంబంధించిన చిక్కుముడుల పరిష్కారం కోసం కొత్త రూల్స్ పెట్టడంతో లక్షలు చేతులు మారాయి. ఎయిర్ పోర్ట్ భూముల పరిహారం కింద పైసలు పొందిన రైతుల కుటుంబాలు సంతోషంగా ఉంటే, ఇంకొంతమంది రైతులకు రావాల్సిన పరిహారం కోసం ఉసురు మనేలా ఆఫిస్ ల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఎట్టకేలకు ఎయిర్ పోర్ట్ కు కావాల్సిన భూములు సేకరణ పూర్తి కావాస్తున్న సమయంలో కొంతమంది పెద్ద మనుషుల వ్యవహారం కొత్త తలనొప్పులు తెస్తున్నాయి. మరి కొందరు కొత్త రూల్స్ తో వచ్చిన చిక్కుల తో ఏగలేక, నాదంటే భూమి నాదంటు కోర్టు మెట్లు ఎక్కిన వారు కూడా లేకపోలేదు. అయితే భూములు కోల్పోయిన గ్రామాల్లో నక్కలపల్లి గ్రామ ప్రజలకు కొత్త కష్టాలు వెతుక్కుంటూ వచ్చాయి. గ్రామానికి చెందిన చెరువు భూమికి సంబంధించిన మూడు ఎకరాల పై చిలుకు భూమిని ఎయిర్ పోర్ట్ వారు తీసుకోవడంతో పైసల కోసం ఊరు రచ్చబండ కాడా రచ్చ మొదలైందని ఆ నోటా ఈ నోటా గ్రామంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.ఎయిర్ పోర్ట్ వారు నక్కలపల్లి గ్రామానికి చెందిన మూడు ఎకరాల పైచిలుకు చెరువు భూమికి మూడు కోట్ల రూపాయల పైనే పరిహారం చెల్లించారు.అందులో పూర్వం నుండి పట్టాదారులుగా కొనసాగుతున్న వారికి తొంభై ఆరు లక్షల పైన కేటాయించగా మిగిలిన రెండు కోట్ల డెబ్బై రెండు లక్షలు గ్రామస్తులకు చెందిన దాదాపు డైబ్బై ఐదు వాటాలుగా పంచుటకు నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఇక్కడే గ్రామంలోని వాటా దారులకు కొత్త సమస్యలు మొదలైయ్యాయని పలువురు గ్రామస్తులు అంటున్నారు. గ్రామంలోని కొంతమంది అధికారుల పేర్లు చెప్పి ముప్పై లక్షల కు పైగా పైసలు తీసి పంపకాలు చేయాలనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.దానితో వాటాదారులు అధికారల పేర్లు చెప్పి నొక్కెయ్యాలని చూస్తే ఊరుకునేది లేదని లొల్లి పెట్టినట్టు సమాచారం.అంతేకాకుండా అధికారులు ఎవరిని పైసలు అడిగారో వాళ్ళు ఆ అధికారుల పేర్లు బయటపెట్టాలని నిలదీసినట్టు బయటికి పొక్కింది.లేకుంటే మేమే ఆ అధికారుల ఆఫీసులకు పోయి అడుగుతామని ఊరుకునే ప్రసక్తే లేదని వాటాదారులు తేల్చినట్టు గ్రామంలో ప్రచారం జరుగుతోంది.దానితో ఎటు ఏగలేక కొత్త పన్నాగం పన్నినట్టు వినికిడి. ఏదిఏమైనా ఆ చెరువు భూమి పట్టా చిట్టా తీసేదెవరూ,వాటాదారుల వంతు దాచేదెవరూ, పంపకాలు పెట్టే పెద్దలు ఎవరూ..?అని వేచి చూడాల్సిందే తప్ప చేసేదేమి లేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# దేవాదుల అభివృద్ధికి సీఎం వరాలు

**భూసేకరణకు రూ.600 కోట్లు.**

**పనులు వేగవంతం చేయాలని ఆదేశం.**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త :** రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం రేవంత్ రెడ్డి దేవాదుల ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. దేవాదుల ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించిన సందర్భంగా అధికారులతో సమీక్ష నిర్వహించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జూన్ 2లోపు భూసేకరణ పూర్తి చేసేందుకు రూ.600 కోట్లు మంజూరు చేస్తామని ముఖ్య మంత్రి ప్రకటించారు. భూసేకరణలో ఆలస్యం జరగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భూసేకరణ జాప్యం కారణంగా ప్రాజెక్టు పనులు నిలిచిపోవడానికి అవకాశం ఇవ్వబోమని స్పష్టం చేశారు.ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని అంచనాలను సమగ్రంగా సిద్ధం చేసి బడ్జెట్‌లో ప్రతిపాదించాలని అధికారులకు సూచించారు. అవసరమైన నిధుల వివరాలను ముందుగానే ప్రభుత్వానికి సమర్పించి ఆమోదం పొందాలని తెలిపారు. మార్చిలో మంత్రివర్గ సమావేశం నిర్వహించి పెండింగ్‌లో ఉన్న అంచనాలకు ఆమోదం తెలుపుతామని వెల్లడించారు.ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న పంపులను అత్యవసరంగా మరమ్మతులు చేసి నెలరోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. సాగునీటి సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పంపుల మరమ్మతుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు స్పష్టం చేశారు.అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులతో కలిసి దేవాదుల ప్రాజెక్టుపై ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు పురోగతి, భూసేకరణ, నిధుల వినియోగం, సాంకేతిక అంశాలపై సమగ్రంగా చర్చించనున్నట్లు చెప్పారు.రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులకు భూసేకరణ వేగవంతం చేసేందుకు ప్రత్యేక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. భూసేకరణ పరిహారం చెల్లింపులను వేగవంతం చేసేందుకు గ్రీన్ ఛానల్ విధానంలో నిధులు



విడుదల చేస్తామని వెల్లడించారు. రైతులకు పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భూసేకరణలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని, రైతులతో చర్చలు జరిపి పరస్పర అవగాహనతో ముందుకు సాగాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు.అదేవిధంగా రామప్ప చెరువు నుంచి జంపన్న వాగుకు నీరు అందించే ప్రణాళికపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ ప్రణాళిక అమలైతే ఆయా ప్రాంతాల్లో సాగునీటి సౌకర్యాలు మెరుగుపడతాయని తెలిపారు.దేవాదుల ప్రాజెక్టు పూర్తయితే గిరిజన ప్రాంతాలతో పాటు రైతులకు పెద్దఎత్తున సాగునీటి సౌకర్యం లభిస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రాజెక్టు పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేసి రైతులకు త్వరితగతిన ప్రయోజనం కల్పించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి దేవాదుల ప్రాజెక్టును ఆదర్శంగా నిలపాలని సూచించారు.ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి దనసరి అనసూయ సీతక్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, ప్రజాప్రతినిధులు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ములుగుకు సాగునీటి బాట.

**లక్ష్మీపురం లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణ.**

**కొత్త లిఫ్ట్‌కు ప్రతిపాదన.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త :** ములుగు జిల్లా అభివృద్ధికి సాగునీటి ప్రాజెక్టులు కీలకమని పేర్కొంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు మంత్రి సీతక్క వినతిపత్రం సమర్పించారు. దేవాదుల పర్యటన సందర్భంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క జిల్లాలో సాగునీటి సౌకర్యాల విస్తరణకు చర్యలు తీసుకోవాలని కోరారు.గోదావరి నది కుడి కాల్వపై కొత్త లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ఏర్పాటు చేయాలని, కన్నాయిగూడెం మండలంలోని లక్ష్మీపురం ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించేందుకు పరిపాలనా అనుమతి మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తూపాకులగూడెం, దేవాదుల పరిసర గ్రామాల చెరువులకు నీరు అందించేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని తెలిపారు.ప్రస్తుతం నిలిచిపోయిన లక్ష్మీపురం ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించడంతో పాటు సమ్మక్క సాగర్ ప్రాజెక్టు హెడ్ రెగ్యులేటర్ వద్ద గోదావరి బ్యాక్‌వాటర్‌ను వినియోగిస్తూ కొత్త లిఫ్ట్ పథకం అమలు చేయాలని ప్రతిపాదించారు.ఈ పథకం ద్వారా మొత్తం 921 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ సాధ్యమవుతుందని తెలిపారు. సుమారు రూ.22 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ప్రణాళికను సీఎంకు అందజేశారు. లక్ష్మీపురం ఎత్తిపోతల పథకం 2007లో నిర్మాణం పూర్తయినప్పటికీ గోదావరి ప్రవాహ మార్పులు, ఇసుక పేరుకుపోవడం వల్ల ప్రస్తుతం వినియోగంలో లేకుండా పోయిందని వివరించారు. దాన్ని తిరిగి ఉపయోగంలోకి తీసుకురావడానికి మార్పులు చేయాలని కోరారు. ఈ పథకం అమలుతో చిన్న, సన్నకారు రైతులకు సాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాల పునర్వ్యవస్థీకరణ, తాగునీటి లభ్యత పెంపు, రైతుల ఆర్థిక స్థితి మెరుగుదల సాధ్యమవుతుందని మంత్రి పేర్కొన్నారు. రైతుల సంక్షేమం దృష్ట్యా తక్షణమే పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో ఇరిగేషన్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.



# ఆధ్యాత్మిక చింతనతో సర్వతోముఖాభివృద్ధి

నెక్కొండ,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ఆధ్యాత్మిక చింతనతో మానసిక వికాసం, సమాజ సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందని టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ప్రాకార మరియు ముఖ ద్వార శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమానికి నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కి అశోక్ లతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దైనందిన జీవితంలో ఉద్యోగ వ్యాపార పనులతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా మానసిక స్వాంతన, మనోవికాసం ఒనగరుతాయన్నారు. వ్యక్తిగత సామర్థ్యాలకి దైవానుగ్రహం తోడైతే అన్ని రంగాలలో అభివృద్ధి సాధించవచ్చని ఆకాంక్షించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి సంపత్ రావు , కార్యదర్శి కంది నరసింహారెడ్డి ల ఆధ్వర్యంలో సాగిన కార్యక్రమంలో ఆలయ



ప్రాకార, ముఖ ద్వార నిర్మాణ దాత మల్లంపాటి సంజీవరెడ్డి పద్మావతి, నవీన్ రెడ్డి స్రవంతి, డాక్టర్ నరసింహారెడ్డి.. డాక్టర్ సుకన్య రెడ్డి, భాస్కర్ రెడ్డి రాజ్యలక్ష్మి దంపతులచే పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అనుముల గోపాలకృష్ణమూర్తి శర్మ, వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ శాస్త్రి ల ఆధ్వర్యంలో శంకుస్థాపన పూజ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మోడెం రాజు, కీర్తి రాము, యాట పూర్ణ చందర్, పెద్దమ్మల అరవింద్, డెక్క యాకయ్య, టిఆర్ఎస్ నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ మారం రాము, ఈదునూరి యాకయ్య, మాజీ సర్పంచ్ బొంపల్లి రాజేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, కొల్లి సుబ్బారెడ్డి, గరికపాటి కృష్ణారావు, జన్ను కనుకరాజు, పాపిరెడ్డి, గంధం సుధాకర్, బిజెపి నాయకులు అంబాల రాంగోపాల్ పాల్గొన్నారు.

# అధ్వానంగా పాపయ్యపేట రహదారి

## -ప్రయాణికుల ఇబ్బందులు...

## ఎవరి పట్టించుకోరు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

మండలంలో పేరుగాంచిన గ్రామ రహదారి అధ్వానంగా ఉండటంతో ఆ మార్గంలో వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న దుస్థితి మండలంలోని పాపయ్యపేట గ్రామంలో నెలకొంది. నెక్కొండ- నర్సంపేట రోడ్డును కలుపుతూ జోజిపేటనారాయణతండా, తిమ్మరాయినిపహాడ్ పాపయ్యపేట, బోజర్వు, అయోధ్యపురం వరకు ప్రధాన రహదారి ఎంతో పేరుగాంచింది. ఇదే మార్గంలో నర్సంపేట ఆర్టీసి డిపో నుండి బస్సుతో పాటు ఇతర ప్రైవేటు వాహనాలు నిత్యం అధిక సంఖ్యలో వెళుతుంటాయి. ఈ గ్రామాలే కాకుండా అమృతండా, ధర్మతండ, పుల్లయ్యబోడు, పదహారుచింతల్‌తండాతో పాటు మరెన్నో గిరిజన తండాలు ఈ మార్గం గుండానే ఆధారపడి ఉంటాయి.

**-నగం వరకే రోడ్డు విస్తరణ... ఆపై అవస్థలు...**



కాగా ఈ రహదారి సగం వరకు మాత్రమే డబుల్ రోడ్డుతో అభివృద్ధికాగా మిగతా రోడ్డు అధ్వానంగా మారడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో నర్సంపేట- నెక్కొండ ప్రధాన రహదారి నుండి తిమ్మరాయినిపహాడ్ చంద్రుతండా వరకు రోడ్డు విస్తరణ పనులు పూర్తయ్యాయి. అక్కడి నుండి ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెళుతున్నారు. ఆపై పాపయ్యపేట, బోజర్వు వరకు రోడ్డు పలు చోట్ల గుంతలు పడి అధ్వానంగా మారిపోయింది. నిత్యం వెళ్లే ప్రయాణికులు పడారిని పాట్లు పడుతున్నారు.

**-నేతలు స్పందించాలి...**

కాగా ఈ మార్గం గుంతల మయంగా ఉండి ఇబ్బందులు పడుతున్నా అటు నాయకులు కాని, ఇటు అధికారులు కాని పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. అత్యవసర వేళల్లో వెళ్లాలంటే ఇబ్బంది పడాల్సి వస్తుందంటున్నారు.



రోడ్డు విస్తరణ పూర్తి స్థాయిలో జరుగక పోవడం అన్యాయం అంటున్నారు. ప్రజల సౌకర్యాన్ని ఈ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా నేతలు స్పందించి రహదారి విస్తరణ పనులు అయ్యేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## నేడు బచ్చన్నపేట బంద్‌కు పిలుపు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :

బచ్చన్నపేట పట్టణంలో ప్రధాన రహదారి గుంతలమయంగా మారి ప్రమాదాలకు నిలయమైంది. రహదారిపై ఉన్న వాణిజ్య వ్యాపారకులకు, పట్టణ ప్రజలకు, పట్టణం గుండా ప్రయాణించే ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతున్నాయని, రహదారి గుంతలమయంగా మారి తద్వారా వచ్చే దుమ్ము ధూళి వలన పట్టణ ప్రజలు రోగాల బారిన పడి ఆసుపత్రులపాలవుతున్నారు. ఈ విషయమై ఇంతకు ముందు ధర్నాలుచేసి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్యపై ఎలాంటి స్పందన లేదని, ఈసందర్భంగా ఫైట్ ఫర్ బచ్చన్నపేట ఆధ్వర్యంలో సోమవారం బంద్‌కు పిలుపునిచ్చామన్నారు. బంద్‌కు పట్టణ ప్రజలు, అన్ని పార్టీల నాయకులూ కార్యకర్తలు, అన్ని సంఘాల నాయకులూ సభ్యులు, రైతులు, వాణిజ్య వ్యాపారులు పాల్గొని విజయవంతం చేయగలరని ఫైట్ ఫర్ బచ్చన్నపేట సభ్యులు పిలుపునిచ్చారు.

## ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం

చండూరు. (మరిగూడ), ప్రభాతవార్త

మర్రిగూడ మండలం, రాంరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద నిర్మించిన ఇంటిని రావుల పాండు ఘనంగా ప్రారంభించారు. గ్రామ ప్రజల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య సాగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నరసింహ, రవీందర్రావు పాల్గొన్నారు.

## సొసైటీ అధ్యక్షుడిగా చంద్రయ్య



బచ్చన్నపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :

మండలంలోని కొన్నె గ్రామంలోని కురుమ కుల సంక్షేమ సంఘం సభ్యుల సమావేశం తేది 22 ఫిబ్రవరి 2026 ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బీరప్ప షీప్ బ్రీడర్స్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, కొన్నె గ్రామ సంస్థకు పాలక వర్గాన్ని ఏకగ్రీవంగా సంస్థ అధ్యక్షులుగా కర్రె చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా మైల రమేష్ సభ్యులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అలాగే డైరెక్టర్లుగా ఓరుగంటి ఐలయ్య, చీర నరేష్, మల్గ అనిల్ శ్రీ మల్గ సురేష్, పోతరాజు బిక్షపతిలను ఎన్నుకున్నారు. సభ్యులు నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి అభినందనలు తెలియజేసి, వారి నాయకత్వంలో సంస్థ మరింత అభివృద్ధి చెందాలనికురుమ కుల సంక్షేమ సంఘం సభ్యులు ఆకాంక్షించారు.

# నేరాలు-దారుణాలు

## మిత్రుని కుటుంబానికి బియ్యం పంపిణీ



చెన్నారావుపేట,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో మిత్రుని కుటుంబానికి తోటి మిత్రులు బియ్యం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన మండల లక్ష్మి అనే వృద్ధురాలు ఇటీవలే మృతి చెందింది. ఈ మేరకు మృతురాలి కుమారుడు మల్లయ్య మిత్రులు ఈ ఘటన పట్ల విచారణ వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమ వంతు సహాయంగా ఒక క్వింటా బియ్యాన్ని అందించి మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి శ్రీనివాస్, లక్క స్వామి, రాజ వీరాచారి, కల్వచర్ల సురేందర్, ఒంటరి రాములు, ననుమాస అశోక్, మజ్జిగ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

## తిమ్మరాయినిపహాడ్‌లో దోమల మందు స్ప్రే



చెన్నారావుపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో ఆదివారం రాత్రి దోమల మందు స్ప్రే చేయించారు. కొద్ది రోజుల నుండి దోమలు ఎక్కువగా ఉండటంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో గ్రామ సర్పంచ్ దారావత్ రమేష్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది దోమల మందు స్ప్రే చేయించారు. గ్రామంతో పాటు చంద్రుతండాలో సైతం వాడవాడన తిరుగుతూ మందు కొట్టించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇండ్లల్లో వాడుకునే నీటిని వృదాగా పోనియ్యరాదన్నారు. రోడ్డు, కాల్వలపై నీరు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సమస్యల పరిష్కారానికి అభివృద్ధికి గ్రామస్తులు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లావుడ్య చందులాల్, ఎం.సతీష్‌కుమార్, బి.రాములు, కారోబార్ పాష, సిబ్బంది కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ఢీకొని వ్యక్తి మృతి

కొడకండ్ల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :

బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం రాత్రి కొడకండ్ల మండలపరిధిలోని వెలిశాలలో చోటు చేసుకుంది. ఎస్ఐ చింతా రాజు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం కొక్యతండాకు చెందిన గుగులోతు నెహ్రూ(38) రోజువారి పనుల్లో భాగంగా వెలిశాల గ్రామానికి వెళ్లి రాత్రి హోండా గ్లామర్ బైక్‌పై తిరిగి ఇంటికి వస్తుండగా వెలిశాల హెచ్‌పి పెట్రోల్ బంక్‌వద్ద అదే గ్రామానికి చెందిన గుగులోతు శంకర్ గ్లామర్ బండి నిర్లక్ష్యంగా నడుపుకుంటూ గుగులోతు నెహ్రూ బైక్‌ను ఢీకొనడంతో నెహ్రూ బైక్‌పై నుండి కింద పడిపోయాడు. దాంతో తలకు,ఛాతిపై బలమైన గాయాలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెం దాడు. నిర్లక్ష్యంగా బైకునడిపి తన భర్త మరణానికి కారణమైన వ్యక్తిపై చర్య తీసుకోవాలని మృతుడు నెహ్రూభార్య గుగులోతు సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

## జేబీ కాలనీలో డ్రైనేజీ నిర్మాణం పూర్తి

కొండమల్లేపల్లి,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:

పట్టణంలో జేబీ కాలనీలో పూర్తిగా అండర్ డ్రైనేజీ నిర్మాణం ఏర్పా టు చేయడం జరిగిం దని సర్పం చ్ పసు నూరి యుగేందర్‌రెడ్డి తెలిపారు. నిర్మించిన డ్రైనేజీలకు,రోడ్ల వెంట రాకపోకలకు ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఆదివారం మట్టితో రోడ్లకు మరమ్మత్తు పనులను చేయించారు.

కాటారం వార్త

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్ క్రీడల్లో జిల్లా క్రీడాకారుల మెడల్స్

**అసోసియేషన్ నేతల హర్షం**

కాటారం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

హనుమకొండ జవహర్ స్టేడియంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి సీఎం కప్ అథ్లెటిక్ పోటీల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా క్రీడాకారులు మెడల్స్ సాధించడం పట్ల జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు పంతకాని సమ్మయ్య, కార్యదర్శి పూతల సమయ్యలు హర్షం వ్యక్తం చేశారు. అండర్16 షాట్ పుట్‌లో గోల్డ్ మెడల్ సాధించిన సమన్విత, అండర్18 లాంగ్ జంప్‌లో సిల్వర్ మెడల్ గెలుచుకున్న అన్విత‌లతో పాటు పలు విభాగాల్లో మెడల్స్ సాధించిన క్రీడాకారులకు ఆదివారం మెమోంటోలు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.




**ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కృషి...**

ఈ సందర్భంగా మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు క్రీడల అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చించి, గ్రామీణ మారుమూలాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభలను వెలుగు చూపిస్తున్నారని అధ్యక్షులు పంతకాని సమ్మయ్య తెలిపారు. రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ సారంగపాణి మాట్లాడుతూ.. రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చిన 1600 మంది అథ్లెట్లకు పలు ఈవెంట్లలో పోటీలు నిర్వహించి, విజేతలను అభినందించారని, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్ క్రీడా పోటీలు నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్వర్ రెడ్డి, డివిజన్ అధికారి అశోక్, క్రీడా భిమానులు నవీన్ రావు, రామ్ నారాయణ, మధుకర్, లక్ష్మణ్ తదితరులు విజేత క్రీడాకారులను అభినందించి, మెడల్స్ పంపిణీలో పాల్గొన్నారు.

## మేడారం వనదేవతలను దర్శించుకున్న టీఎన్ఎంవిఎస్ హైదరాబాద్ ఇంచార్జ్ బీరెల్లి రజిని కుమార్

కాటారం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి గాంచిన ములుగు జిల్లా మేడారం సమ్మక్కసారలమ్మ జాతరను ఆదివారం టీఎన్ఎంవిఎస్ హైదరాబాద్ ఇంచార్జ్ మరియు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బీరెల్లి రజిని కుమార్ దర్శించుకున్నారు. తన సహచర నాయకులు కాయిరి రాజశేఖర్, దొంగిరి శేఖర్, మరియు టిల్లులతో కలిసి వచ్చిన ఆయన, వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు. దర్శనం అనంతరం రజిని కుమార్ గారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, వనదేవతల ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు.

# పదవ తరగతి విద్యార్థులు పాలీసెట్ పట్ల అవగాహన కలిగి ఉండాలి

**కాటారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజకుమార్**

కాటారం , ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో శనివారం నిర్వహించిన ఉపాధ్యాయులుపోషకుల సమావేశం సందర్భంగా 10వ తరగతి విద్యార్థులకు పాలీసెట్2026 ప్రవేశ పరీక్షపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, కాటారం సిబ్బంది ఈ సదస్సుల్లో పాల్గొని విద్యార్థులకు సాంకేతిక విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

**పాలిటెక్నిక్ ప్రయోజనాలపై అవగాహన**

పదవ తరగతి తర్వాత విద్యార్థులు తక్కువ సమయంలోనే సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి పాలిటెక్నిక్ ఒక అద్భుతమైన మార్గమని పేర్కొన్నారు. ఈ సదస్సులో విద్యార్థులకు కింది అంశాలపై అవగాహన కల్పించారు:




**పరీక్షా సరళి :** గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం మరియు జీవశాస్త్రం అంశాల నుండి మొత్తం 150 మార్కులకు బహుళైచ్ఛిక ప్రశ్నల రూపంలో పరీక్ష ఉంటుంది. ముఖ్యమైన తేదీలు: ఆన్‌లైన్ దరఖాస్తులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఎటువంటి అదనపు రుసుము లేకుండా దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ ఏప్రిల్ 20, 2026.పరీక్ష తేదీ: పాలీసెట్2026 ప్రవేశ పరీక్ష మే 13, 2026న నిర్వహించబడుతుందని తెలిపారు.

**ఉపాధి అవకాశాలు :** డిప్లొమా పూర్తి చేసిన వెంటనే పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని లేదా ఈసెట్ ద్వారా నేరుగా బీటెక్ రెండో సంవత్సరంలో చేరవచ్చని వివరించారు.

**మంచి ర్యాంక్ సాధించే చిట్కాలు :** విద్యార్థులు ఇప్పటి నుండే ప్రణాళికాబద్ధంగా చదివితే మంచి ర్యాంక్ సాధించవచ్చని, తద్వారా ప్రతిష్టాత్మక ప్రభుత్వ కళాశాలల్లో సీటు పొందవచ్చని సిబ్బంది సూచించారు. అగ్రికల్చర్, హార్టికల్చర్ మరియు వెటర్నరీ కోర్సుల్లో చేరాలనుకునే వారు తప్పనిసరిగా జీవశాస్త్రంపై పట్టు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గారేపల్లిలో వైభవంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**భక్తిశ్రద్ధలతో లంబాడీల ఆరాధ్య దైవానికి పూజలు నిర్వహించిన బంజారాలు**

**ముఖ్య అతిథులుగా హాజరైన కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, ఉప సర్పంచ్ బాణయ్య**

కాటారం , ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో బంజారాల ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో, నిష్ఠతో నిర్వహించారు. బంజారా సేవా సంఘం మండల అధ్యక్షులు ఎల్. రమేష్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బంజారా సోదరసోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, ఉప సర్పంచ్ కొండగొర్ల బాణయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అహింస, శాంతి, పర్యావరణ పరిరక్షణను బోధించిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని, ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆకాంక్షి ంచారు. అనంతరం బంజారా పెద్దలు మేరమా యాడీని, సేవాలాల్ మహారాజ్ ను దర్శించుకుని.. ప్రతి బంజారా కుటుంబం ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్ల పాటు వర్ధిల్లాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో అజ్మీరా రవీందర్, రాములు నాయక్, దేవ నాయక్, హరి నాయక్, రాజు నాయక్, కిషన్ నాయక్, గోపీ నాయక్, రామ్ సింగ్ నాయక్, రవి నాయక్, స్థానిక డాక్టర్ల బృందంతో పాటు మహిళలు, వారి కుటుంబ సభ్యులు భారీగా పాల్గొన్నారు. గిరిజన సంప్రదాయ నృత్యాలు, ఖిజై సేవాలాల్.. జై బంజారా! నినాదాలతో గ్రామం మారుమోగింది.

### పసికందు మృతికి కారణమైన

# అగ్రకుల అహంకారులను ఉరితీయాలి

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ నేత**

**నిందితులపై హత్య కేసు నమోదు చేసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరపాలని డిమాండ్**

మహాదేవపూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

నాగర్‌కర్నూల్ జిల్లా కొమ్మెర మల్లన్న జాతరలో రజక కులస్తులపై అమానుషంగా దాడి చేసి, రెండు నెలల పసిపాప మృతికి కారణమైన అగ్రకుల అహంకారులపై తక్షణమే హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ నేత డిమాండ్ చేశారు. ఆదివారం మహాదేవపూర్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.శ్రీనివాస్ నేత కథనం ప్రకారం.. కొమ్మెర మల్లన్న జాతరలో దైవదర్శనం కోసం రజక కులస్తులైన గణేష్, చంద్రకళ, మోనికలు తమ పసిపిల్లలతో కలిసి క్యూలైన్ లో నిలబడ్డారు. ఆ సమయంలో అక్కడి నిర్వాహకులు దర్శనం కోసం అక్రమంగా డబ్బులు డిమాండ్ చేశారు. "డబ్బులు ఎందుకు ఇవ్వాలి?" అని ప్రశ్నించినందుకు, అధికార పార్టీ సర్పంచ్ తుకారాం రెడ్డి ఆధ్వర్యంలో అతని అనుచరులు సతీష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మధు రెడ్డిలు అగ్రకుల అహంకా ంతో రెచ్చిపోయా రు. బాధితులను కొబ్బరికాయలు కొట్టే గదిలోకి తీసుకెళ్లి బంధించి విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ క్రమంలో మానవత్వం మరిచి రెండు నెలల పసికందును కిందపడేసి కాళ్లతో తొక్కడంతో ఆ చిన్నారి ప్రాణాలు కోల్పోయింది.ఈ ఘోరంపై ఫిర్యాదు చేసేందుకు బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా, అప్పటికే అక్కడ ఉన్న సర్పంచ్ తుకారాం రెడ్డి తన పలుకుబడితో వారిని బయటకు గెంటివేయించారని శ్రీనివాస్ నేత ఆరోపించారు.



రాజకీయ ఒత్తిళ్ల వల్ల పోలీసులు ఫిర్యాదు కాపీని మాయం చేసి, కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తూ నిందితులను కాపాడుతున్నారని ఆయన మండిపడ్డారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ కేసు విచారణ కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని, పసి కందు మర ణానికి కారణమైన సర్పంచ్ తుకారాం రెడ్డి మరియు అతని అనుచరులకు మరణ శిక్ష (ఉరిశిక్ష) అమలు చేయాలని,ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై జరుగుతున్న నిరంతర దాడులను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలని, బాధితులకు న్యాయం జరిగే వరకు బీసీ సంక్షేమ సంఘం అండగా ఉంటుందని, నిందితులను కఠినంగా శిక్షి ంచకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# అలంకారంలో స్వామి అమ్మవార్ల ఊరేగింపు

**యాదాద్రి, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసిం హ స్వామి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మో త్సవాలు భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా కొనసాగుతు న్నాయి. ఉత్స వాల్లో భాగంగా స్వామివారు ఆదివారం ఉదయం శ్రీకృష్ణ అలంకారంలో దర్శనమిచ్చి, సాయంత్రం పొన్న వాహనంపై ఆలయ మాడవీధుల్లో విహరించి భక్తులను పరవశిం పజేశారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిట లాడింది. వేదపం డితుల వేదఘోషల మధ్య విశేష అభిషేకాలు, అర్చనలు, సహస్రనామార్చనలు నిర్వ హించారు. అనంతరం స్వామి వారిని శ్రీకృష్ణుని రూపంలో అలంకరించారు. పీతాంబ రధారి, మురళీగానముతో గోపాలకృష్ణుని సౌందర్యాన్ని ప్రతిబింబించేలా తీర్చిదిద్దిన ఈ అలంకారం భక్తులను భక్తిరసంలో ముంచెత్తింది. తలపై నవరత్న కిరీటం, మెడలో పుష్ప హారాలు, చేతిలో వేణువు ఇలా శ్రీకృష్ణ స్వరూపంలో లక్ష్మీనరసిం హుడు దర్శన మివ్వడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పండితులు వివరించిన ప్రకారం, శ్రీకృష్ణ అలంకారం భక్తులకు ధర్మ రక్షణ భక్తపరిరక్షణ,అలాగే దుష్ట శిక్షణ శిష్ట సంరక్షణ అనే సందే శాన్ని అందిస్తుంది. శ్రీకృష్ణుడు గోకులంలో గోపికలకు, గోపా లులకు ఆనందాన్ని పంచిన ట్లే, యాదాద్రి క్షేత్రంలో స్వామి వారు భక్తులకు అను గ్రహం కురిపిస్తున్నారని వారు తెలిపారు.సాయంత్రం వేళ పొన్న వాహన సేవ





ఘనంగా నిర్వ హించారు. పొన్న వృక్షం పవిత్రతకు, శుభసూచకానికి ప్రతీకగా భావించబడుతుంది. స్వామివారు పొన్న వాహనం పై సర్వాభరణ భూషితుడై మాడవీధుల్లో విహరించగా భక్తులు"గోవిందా నర సింహా.." అంటూ నినాదాలు చేశారు. మహిళలు మంగళహారతులు సమర్పించగా, చిన్నారులు భజనలు ఆలపిస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. అలాగే చిన్నారులు స్వామి అమ్మవార్ల సేవకు ముందు నాట్య ప్రదర్శన కోలాటాల సందడితో ఆలయం మరింత శోభను సంతరించుకుంది. ఆలయ వీధులు విద్యుత్ దీపాలతో, పుష్పాలంకరణతో సుందరంగా తీర్చిదిద్ద బడ్డాయి. దేవస్థానం అధికారులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, ప్రసాదాల పంపిణీ, వైద్యశిబిరాలు, భద్రతా ఏర్పాట్లు సమకూర్చారు. పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ చేపట్టి భక్తుల రాకపోకలను సులభతరం చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజూ స్వామివారి వేర్వేరు అవతారాల అలంకారాలు, వాహన సేవలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతున్నాయి. శ్రీకృష్ణ అలంకారం - పొన్న వాహన సేవ ప్రత్యేకతతో ఈ ఏడాది ఉత్స వాలకు మరింత ఉత్సా హం నెలకొంది. యాదాద్రి క్షేత్రం నిత్యం హరినామస్మరణతో మారుమోగుతూ భక్తిజనసందోహంతో కళకళలాడుతోంది. స్వామివారి కృపాకటాక్షాలు సమస్త ప్రజలపై ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని భక్తులు ప్రార్థించారు. బ్రహ్మో త్స వాలు మరికొన్ని రోజుల పాటు ఇదే వైభవంతో కొనసాగనున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ నరసింహమూర్తి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు,ఈవో భవాని శంకర్, డీఈఓ దౌర్భాల భాస్కర్ శర్మ ఏఈఓ రఘు సీతారామచార్యులు నటరాజు ఆలయ ప్రధానార్చకులు కాండూరు వెంకటాచార్యులు శ్రీనివాసచార్యులు సురేంద్రా చార్యులు శ్రీధరాచార్యులు ఆలయ అర్చకులు పేద పండితులు రుత్వికులు తదితరులు పాల్గొన్నారు.

## కురుమలు రాజ్యాధికారాన్ని సాధించాలి

**ఆలేరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

: కురుమలు ఐక్యతతో ముందుకు సాగి రాజ్యాధికారాన్ని సాధించే దిశగా కృషి చేయాలని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్ అన్నారు ఆలేరు మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కురుమలకు పట్టణ కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం, గొర్ల కాపరి సంఘం అధ్యక్షులు జల్లి నర్సింలు ఆధ్వర్యంలో ఆదివారం బీరప్ప గుడి ఆవరణంలో సన్మాన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ విప్, డీసీసీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య సహకారంతో కురుమలు రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా ఎదగాలని అన్నారు. ఐక్యతే బలం అని, సమిష్టి కృషితో అన్ని రంగాల్లో ముందంజలో నిలవాలని అన్నారు. అనంతరం గెలుపొందిన కురుమ సామాజిక వర్గానికి చెందిన



చైర్మన్, కౌన్సిలర్లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గిడి యాదగిరి, పెద్ద కురుమ ఎగ్గిడి శ్రీనివాస్, బాలరాజు,

## ఆర్గానిక్ పద్ధతిలో పంటలను పండించాలి.

**తుర్కపల్లి ,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

రైతులు ఆర్గానిక్ పద్ధతుల్లో పంటలను పండించాలని సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో భువనగిరి ఎస్ ఎల్ ఎన్ ఎస్ డిగ్రీ కళాశాల నుండి వచ్చిన ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా యూనిట్ 2 విద్యార్థులు గ్రామంలోని ఆగ్రో ప్రాసెసింగ్ సెంటర్ కంపెనీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్గానిక్ పద్ధతుల్లో చేస్తున్న మునగ ఆకు ఉత్పత్తుల గురించి తెలుసుకోవడం జరిగింది .ఈ యొక్క ప్రాసెసింగ్ సెంటర్ గురించి సమస్త డైరెక్టర్ సుధీర్, అమరేందర్ రెడ్డి, సుమలత ,అరుణ లు వివరిస్తూ సోలార్ డిహైడ్రేషన్డ్ మునుగ, తులసి, అశ్వగంధ ,అల్లం, బొప్పాయి మొదలగు ఇతర ఆకులని ఎండబెట్టి ప్యాకింగ్ చేసి ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో రైత ులను భాగస్వా ములు చేసి వారిని ఆర్గానిక్



పద్ధతుల్లో పం టలను వేయించి వాటికి తిరిగి కొనేలాగా వారిని ప్రోత్స హిస్తున్నామని అన్నారు దీని ద్వారా వారికి మంచి ఆదాయం వస్తుందని భూమి ఆరోగ్యాన్ని కాపాడవచ్చు అని తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ కనక బాలరాజు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు

## వైభవంగా విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం.

**.ఏన్కూరు,ఫిబ్రవరి 22, ప్రభాత వార్త**

:మండల పరిధిలోని బురద రాఘవాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయంలో స్వస్తిశ్రీ చాంద్రమానేనా శ్రీ విశ్వావసు నామ సం వత్సరం పాల్గొణ మాస శుద్ధ పాడ్యమి ఆదివారం ఉదయం 9: గంటల 45ని మిషాలకు అశ్విని నక్షత్ర యుక్త మేష లగ్న పుష్కరాంశ శుభ ముహూర్తమున శ్రీశ్రీశ్రీ కోదండ రామాలయంలో సీతారామ చంద్ర స్వామి..లక్ష్మణ స్వామి..విగ్ర హ ప్రతిష్ట ఆదివారం వైభవంగా జరిగింది.అభయ ఆంజనేయస్వామి విగ్రహ కీర్తి ధ్వజ..శిఖర ప్రతిష్ట..ద్వారపాలక..ఔష్ట ధ్వజ..గణపతి విగ్రహాల ప్రతిష్టలు బ్రహ్మశ్రీ ద్రోణా హనుమద్రమ శాస్త్రి బ్రహ్మత్వంలో కోదాడ మిత్ర బృందం గ్రామ పురోహితులు శ్రీవెలమంచి మురళి వేద పండితులు..గ్రామస్తులు..ఆలయ క మిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టలు మహోత్సవం వైభవంగా నిర్వహించారు.ఈ నెల 18 వ తేదీ బుధవారం నుండి తోరణ పాక..మూలమంత్ర జప అనుష్టానము లు..యాగశాల ప్రవేశం..పుట్ట మట్టి తీసుకొనిరావడం..అంకురార్పణం..అఖం డ దీ ప ం . . క్షే త్ర పా ల క . . న వ గ్ర హ సర్వతోభద్ర..మండల ఆరాధనలు..మూలమంత్ర అనుష్టాన..హోమములు.. సుదర్శన.. మన్యుహోమం..గ్రామ ప్రజలందరి చే త ప్రతిష్ట మూర్తులకు..ధ్వజ స్తంభములకు.. చండీహోమం.. రామాంజనేయ మూలమంత్ర వాస్తు..క్షేత్రపాలక.. యోగిని దేవతల హోమము లు..ప్రతిష్ట విగ్ర హములు. .గ్రామోత్స వం. నరసింహ హోమములు..గ్రామ ప్రభూత బలిహర ణ..ప్రతిష్టల పూజలు జరిపారు.

## ఒక్క సెలవు కూడా పెట్టని వనమాల రామలింగ చారి కి సత్కారం..

**. రాజాపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**



రాజాపేటలోని హరిజనవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా కొనసాగుతున్న వనమాల రామలింగాచారి ని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ సత్కరించి అభినందించారు. 2024 అక్టోబర్ 16వ తేదీన ఉపాధ్యాయునిగా ఉద్యోగంలో చేరిన రామ లింగా చారి రాజపేట హరిజనవాడ ప్రాథమిక పాఠశాలకు నియమితు లయ్యారు. ఉద్యోగంలో చేరి 300 రోజులు దాటగా ఇప్పటివరకు ఒక్క సెలవు కూడా వాడుకోకపోవడం మరింత ప్రత్యేకత సంతరించుకుంది. దీ ఎంఈఓ చందా రమేష్ వనమాల రామలింగా చారిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రత్యేక కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ తోటి ఉపాధ్యాయ బృందం సమక్షంలో రామలింగ చారిని శాలువాతో సత్కరించారు.

## బొగ్గుల మరణంలో వీడిన మిస్టరీ

### శ్రీనివాస్ ది సుపారీ హత్యగా తేల్చిన పోలీసులు

**కూసుమంచి, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త) :**

రచయిత, యూటూబర్ బొగ్గుల శ్రీనివాస్ కారు ప్రమాద ఘటనలో మిస్టరీ వీడింది. పోలీసులు శ్రీనివాస్ ది సుపారీ హత్యగా తేల్చారు. ఆదివారం ఏసీపీ తిరుపతిరెడ్డి మీడియా సమావేశంలో తెలియజేశారు. శ్రీనివాస్ అనుమానాస్పద మృతి ఘటనపై పోలీసులకు సమాచారం అందడంతో వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించబడింది. మృతుడు గొల్ల అలియాస్ బొగ్గుల శ్రీనివాస్ యూట్యూబ్, ఇన్ స్టాగ్రాం లలో వీడియోలు చేస్తూ, హైదరాబాద్ లోఉంటున్నాడు. బొగ్గుల శ్రీనివాస్, కేసులో ప్రధాన నిందితుడు (ఏ1).మేకల వేణుమాధవ్ రెడ్డి సిల్వర్ జూబ్లీ కాలేజీలో చదువుకున్నారు. కాలేజీ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వెళ్ళిన క్రమములో ఒకరికొకరు పరిచయం అయ్యారు. బొగ్గుల శ్రీనివాస్ కు బొగ్గుల బీబీక్యూ పేరుతో జీఎస్టీ లైసెన్స్ కలదు. మేకల వేణుమాధవ్ రెడ్డి సొంతంగా"మేకా ప్రాజెక్ట్స్" అనే కంపనీ పెట్టి సబ్ కాంట్రాక్టర్ గా పని చేయుచున్నాడు. మృతుడు శ్రీనివాసుకు చెందిన బొగ్గుల బీబీక్యూ పేరు మీద ఫేక్ ఇన్ వాయిస్ అండ్ సేల్స్ ఫైల్ చేసి మంచి లాభాలు సంపాదించ వచ్చని మేకల వేణుమాధవ్ రెడ్డి చెప్పగా, శ్రీనివాస్ సరేనని తన జీఎస్టీ లైసెన్స్ ఉపయోగించుకున్నందుకు 50శాతం ప్రాఫిట్ ఇవ్వాలని చెబుతాడు. ఈవిధంగా, వారు 2022-25 వరకు జీఎస్టీ ఫైలింగ్స్ తో దాదాపు రూ. 90 లక్షలు సంపాదించినారు. అందులో శ్రీనివాస్ వాటా రూ. 45 లక్షలు కాగా, మేకల వేణుమాధవ్ రెడ్డిరూ. 15 లక్షల రూపా యలు శ్రీనివాసుకు యిచ్చినాడు. మిగతా 30 లక్షలు తనకు ఆర్థిక ఇబ్బం దులు కావడము వలన తరువాత ఇస్తానని శ్రీనివాసుకు చెప్పినాడు. జీఎస్టీ ఫ్రాడ్ కు సంబంధించి మేకల వేణుమాధవ్ రెడ్డి, మృతుడు శ్రీనివాస్ కు జీఎస్టీ డిపార్ట్మెంట్ నుండి నోటిస్‌లు వచ్చినాయి. శ్రీనివాస్ లైసెన్సు ను సదరు డిపార్ట్మెంట్ వారు క్లోజ్ చేసినారు. దీంతో శ్రీనివాస్ తనకు చెల్లించాల్సిన ప్రాఫిట్ రూ.30 లక్షలు క్లోస్ అయిన జీఎస్టీ లైసెన్సు నుఆక్టివ్ చేయాలని చెప్పినాడు.అట్టి లైసెన్సు యాక్టివేట్ చేయాలం టే దాదాపు కోటి రూపాయలకు పైనే జరిమానా కట్టవలసి ఉంటుంది. ఇట్టి విషయంలో వారి మధ్య వివాదాలు తలెత్తినాయి. ఆర్థిక ఒత్తిడి, లైసెన్సు యాక్టి వేషన్ కు కోటి రూపాయలు, మృతుడి ఒత్తిడి తదితర కారణాల వల్ల ఏ1. మేకల వేణుమాధవ్ రెడ్డి, ఏ2 పోకల కోటేశ్వరరావు (అశ్వారావుపేట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా), ఏ3 షేక్ అబ్దుల్ హాఫీజ్, ఏ4 ఎమ్.డి. అజ్మత్ అలీ ఖాన్‌లతో కలిసి మృతుడిని హత్య చేయాలని కుట్ర పన్నినట్లు దర్యాప్తులో తేలింది. దీనికి గాను ఏ3 షేక్ అబ్దుల్ హాఫీజ్, ఏ4 ఎమ్.డి. అజ్మత్ అలీ ఖాన్ లు 5 లక్షల సూఫారీ యిచ్చినారు. తేదీ 13.02.2026 రాత్రి మృతుడికి పెండింగ్‌లో ఉన్న డబ్బులు చెల్లిస్తామని నమ్మబలికి విజయవాడకు వెళ్దామని చెప్పి వాహనంలో తీసుకువెళ్లినట్లు తెలిసింది. 14.02.2026 తెల్లవారుజామున నకిరేకల్ నుండి జనగాం వైపు వెళ్ళే దారిలో జనసంచారం లేని ప్రదేశంలో కారులో నిందితులు కత్తులు, ఐరన్ రాడ్లతో మృతుని తలపై దాడి చేసి హత్య చేసినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. హత్య అనంతరం ఘటనను రోడ్డు ప్రమాదంగా చూపించేందుకు మృతదేహంతో పాటు వాహనాన్ని పాలేరు రిజర్వాయర్‌లో పడవేసినట్లు సమాచారం. సాంకేతిక ఆధారాలు, ఇతర సాక్ష్యాల ఆధారంగా నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిసింది. హత్యలో ఉపయోగించిన ఆయుధాలు, ఇతర భౌతిక సాక్ష్యాలను స్వాధీనం చేసుకునే ప్రక్రియ కొనసాగుతోంది. సీఐ. సంజీవ్ దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కేసు నమోదైన వెంటేనే చాకచక్యంగా వ్యవహరించి సీఐ ఆధ్వర్యంలో ఎస్సై జే నాగరాజు, నేలకొండపల్లి ఎస్సై పీ సంతోష్, తిరుమలాయపాలెం ఎస్సై టీ.జగదీష్, ప్రొహిబిషన్ ఎస్సై దివ్య లను నాలుగు బృందాలుగా ఏర్పాటు చేసి కేసు త్వరితగతిన నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది.

# సాగునీటికి సీఎం హామీ

## 143 కోట్లతో అభివృద్ధికి మరిన్ని ప్రణాళికలు.

## మంత్రి సీతక్క



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు నియోజకవర్గానికి సాగునీటి సౌకర్యాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి సీతక్క తెలిపారు. ఎన్నో సంవత్సరాల తర్వాత ములుగు ప్రాంతానికి రూ.143 కోట్లు మంజూరు చేసి ప్రజల కలను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ ప్రాంతానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో తాను, ఎంపీతో కలిసి నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నామని పేర్కొన్నారు. తూపాకులగూడెం బ్యారేజ్, సమ్మక్క-సారలమ్మ బ్యారేజ్, దేవాదుల ప్రాజెక్టు, కంతనపల్లి వంటి కీలక నీటిపారుదల ప్రాజెక్టులు ఇదే ప్రాంతంలో ఉన్నప్పటికీ రైతులకు సరిపడా నీరు అందడం లేదన్నారు. నియోజకవర్గంలోని అనేక మండలాల్లో నీటి పరిస్థితి దారుణంగా ఉందని పేర్కొంటూ దశల వారీగా అన్ని మండలాలకు సాగునీరు అందించాలని కోరారు. గోదావరి నదిని ఆనుకొని కన్నాయిగూడెం, ఏటూరునాగారం, మంగపేట మండలాలు ఉన్నప్పటికీ తాగునీరు, సాగునీరు సమస్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.రూ.143 కోట్లతో ములుగు, మల్లంపల్లి ప్రాంతాల్లో పనులు జరుగుతున్నాయని, అదేవిధంగా రామప్ప చెరువు, లక్నవరం చెరువులను అనుసంధానించడం ద్వారా గోవిందరావు పేట, తాడ్వాయి మండలాలకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. రూ.22 కోట్లతో కన్నాయిగూడెం మండలానికి సాగునీటి సౌకర్యం కల్పిస్తే ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని తెలిపారు.పెద్ద పెద్ద ప్రాజెక్టులు ఉన్నప్పటికీ రైతులకు సాగునీరు అందకపోవడం విచారకరమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని ప్రతిపాదనలు తీసుకువస్తామని మంత్రి తెలిపారు. మంగపేట, ఏటూరునాగారం, గంగారం, కొత్తగూడ మండలాలకు కూడా దశలవారీగా నీరు అందించాలని కోరారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పందిస్తూ రామప్ప చెరువు నుంచి జంపన్న వాగుకు నీటి సరఫరా కల్పించే ప్రణాళికను అమలు చేయాలని అధికారులకు సూచించారు. సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా మాత్రమే కాకుండా శాశ్వత మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు.

# ప్రపంచ మేధావి డాక్టర్ బి .ఆర్ అంబేద్కర్

**బీబీనగర్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**

బలహీన వర్గంలో జన్మించి బడి బయటనే చదువుకొని అనేక అవమానాలు దిగమింగి, ఉన్నత విద్యాభ్యాసం చేసి ప్రపంచమేధావిగా కీర్తించబడిన ఏకైక వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాజీ జెడ్పిటిసి సందిగారి బస్వయ్య అన్నారు. మండల పరిధిలోని కొండమడుగు గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబేద్కర్ 35వ జ్ఞానమాల కార్యక్రమం సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత, గొప్ప సంఘసంస్కర్త మాత్రమే కాదని సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, ఉచిత స్కాలర్షిప్లు, రిజర్వేషన్లు అంతకంటే కాదని అంబేద్కర్ సమానత్వాన్ని కాంక్షించారన్నారు. జనాభాలో పదిశాతం ఉన్న అగ్రవర్ణాలకు, తొంబైశాతం ఉన్న అణగారిన వర్గాలకు మధ్య ఒక స్పష్టమైన సైద్ధాంతిక గీత గీశారన్నారు. అసమానతలను పెంచి పోషించాలనుకునే అగ్రవర్ణ సమాజానికి, సమసమాజం, ప్రజాస్వామ్య, గణతంత్ర విలువలు కావాలనుకునే అణగారిన సమాజానికి మధ్య సామాజిక రాజకీయ సాంస్కృతిక భావజాల పోరాటం చేశారని గుర్తు చేశారు. భారత ప్రజలందరి మధ్యా స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, ప్రజాస్వామ్య, గణతంత్ర భావాలు విరజిల్లాలని కలలను రాజ్యాంగంలో పొందుపరిచాడని కొనియాడారు. బ్రిటిష్ పాలకులపై రాజీపడని స్వాతంత్ర్య పోరాటం సాగిస్తూనే, మరోపక్క నాటి అగ్రవర్ణ నాయకులతోనూ అంతే స్థాయిలో తీవ్ర పోరాటం చేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. స్వాతంత్ర్యానంతరం అగ్రవర్ణాల వారే పాలకులై, అణగారిన వర్గాలను బానిసలుగా మార్చకూడదని



భావించాడన్నారు.ఓటు అనే వజ్రాయుధాన్ని రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ ప్రజలకందించాడు. జనాభాలో అధిక శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలు అధికారంలోకి రావాలని ఆకాంక్షిం చాడు. అంబేద్కర్ జయంతి, వర్ధంతి రోజుల్లో ఏదో హడావిడి చేయడం కాదు.రాజ్యాధికారంతో సమాజాన్ని మార్చడం. సమాజంతో రాజ్యాధికారానికి రావడందీన్ని పునరావృత మయ్యేలా సామాజిక పరివర్తన చేయడమే అంబేద్కర్ కు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అరిగే శ్రీధర్ ముదిరాజ్, మాజీ గ్రామ సర్పంచ్ శివగల్ల ఇస్తారి, ఎమ్మార్పీఎస్గ్రామ శాఖ అధ్యక్షులు వార్డు సభ్యులు కాడిగళ్ల బాబురావు, వార్డు సభ్యులు ఆర్ముల్ల లావణ్య శ్రీకాంత్, బొడ్డు రజిత భాస్కర్,మంద భాస్కర్,కడెం వెంకటేష్, కడెం అశోక్, మాజీ దేవస్థానం కమిటీ చైర్మన్ భూషపాక మల్లేష్, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు చిన్నగల్ల లింగస్వామి, మాజీ వార్డ్ సభ్యులు దేశం శ్రీకాంత్,చిన్నగల్ల లక్మీనారాయణ, చిన్నగల్ల గణేష్, బొడ్డు శివ బాబు, సంధిగారి చందు, మంద భాస్కర్, మునిగళ్ళ మల్లేష్ , కుర్మిండ్ల భాను, మునిగళ్ళ కృష్ణ, శివగల శివ,మంద ఆనంద్, ముల్గారం ముఖేష్, బండమీద భరత్, శివగల గౌతమ్,బత్తుల నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

# 23 న కలెక్టర్ ఆఫీస్ ముందు నిర్వహించే ధర్నా ను విజయవంతం చేయాలి

**రామన్నపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్తతెలంగాణ**

గ్రామ పంచాయతీ కార్మికులందరూ ఫిబ్రవరి 23 న జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు నిర్వహించే ధర్నాలో పాల్గొనాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సి.ఐ.టి.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, కనీస వేతనం నెలకు 26000 రూ ఇవ్వాలని, 51 జి.ఓ రద్దు చేయాలని కారోబార్, బిల్ కలెక్టర్ లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల ఇన్సూరెన్స్ ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించాలని ఆన్లైన్ నమోదు



కాని కార్మికుల పేర్లను ఆన్లైన్లో నమోదు చేయాలని మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు 30 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ నాయకులు బొడ్డు సాలయ్య, గాదె చంద్రయ్య, మంటి నాగరాజు, నకరికంటి పరశురాములు, బాచుపల్లి సైదులు, కే వెంకటేశం,మేడి రామచంద్రం, నాగ స్వామి, నారపాక అండాలు, తదితరులు పాల్గొన్నారు

# క్రీడలు యువతలో శారీరక దృఢత్వం క్రమశిక్షణ పెంపొందిస్తాయి

**బీబీనగర్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**

క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ పెంపొందిస్తాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ అన్నారు. మండలంలోని రుద్రవెల్లి గ్రామంలో నిర్వహిస్తున్న రుద్రవెల్లి ప్రీమియర్ లీగ్ సీజన్ 6 పోటీలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల నవనీత శ్యామ్ గౌడ్ ఏర్పాటుచేసిన జెర్సీలను క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా పోటీలు గ్రామీణ యువతకు తమ ప్రతిభను చాటుకునేందుకు వేదికగా నిలుస్తాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని, అదేవిదంగా గ్రామాలలో స్నేహపూర్వక వాతావరణం పెంపొందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రవల్లి సర్పంచ్ జిల్కపల్లి సరళ అశోక్ రెడ్డి,ఉపసర్పంచ్ చిరంజీవి,నాయకులు గోలి నర్సింహా రెడ్డి, ఎండీ అక్బర్,పాండాల రమేష్ గౌడ్, వార్డ్ సభ్యులు సుర్వి బాల్ రెడ్డి,కొత్త యాదగిరి, దోసపాటి జంగయ్య, కర్షక నవీన్ కుమార్, ఎండీ జానీ, దోసపాటి శ్రీనివాస్, తొర్పునూరి రవి గౌడ్, కర్షక ప్రవీణ్, పాండాల శ్రీనివాస్, జంగయ్య, ప్రసాద్,ఆర్ పిఎల్ నిర్వాహకులు, యువ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## మల్లూరు క్షేత్రంలో డీసీపీ.అనురాధ దంపతులు.

### స్వాగతం పలికిన పూజారులు.



**మంగపేట ఫిబ్రవరి22, ప్రభాతవార్త.** మల్లూరు గుట్టపై వెలసిన, పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ హేమాచల లక్ష్మీనర్సింహా స్వామి వారి ని ఆదివారం డీసీపీ.అనురాధ దంపతులు. దర్శించు కున్నారు. వారికి ఆలయ పూజారులు స్వాగతం పలికారు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానంలో ఆదివారం నాడు హైదరాబాద్, ఎల్బీ ,నగర్ జోన్ డీసీపీ.అనురాధ దంపతులు స్వామి వారి ని దర్శించుకున్నారు ముందుగా వారిని ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయ అర్చకులు స్వాగతం పలికారు తరువాత వారి పేరు మీద అర్చన చేసి స్వామి వారి విశిష్టత వివరించి ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు శేష వస్త్రాలు అందచేసారు.

## నాగులమ్మ జాతరకు రండి... మంత్రికి ఆహ్వానం

**మంగపేట ఫిబ్రవరి22, ప్రభాతవార్త.**

మండలంలోని రాజుపేటలక్ష్మీ నర్సాపూర్ గ్రామంలో మార్చి 3 నుండి 7 వరకు జరిగే శ్రీ నాగులమ్మ మహాజాతరకు రావాలని మంత్రి సీతక్కకు ఆలయ ట్రస్టీ బాడిశ రామకృష్ణ, ప్రధాన పూజారి బాడిశ నాగ రమేష్, ఆహ్వాన పత్రాన్ని అందించారు అదే విధంగా ప్రభుత్వ సహకారం కావాలని మంత్రి ని కోరారు



మంత్రి సీతక్క కూడా సానుకలంగా స్పందించరని తెలిపారు. ఆదివారం ములుగు క్యాంపు కార్యాలయంలో మంత్రి సీతక్కను కలిసిన ఆలయ ట్రస్టీ బాడిశ రామకృష్ణ, ప్రధాన పూజారి బాడిశ నాగ రమేష్, పూజారి బాడిశ నాగ నవీన్ లు నాగదేవత జాతరకు రావాలంటూ ఆహ్వాన పత్రికను మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సత్కరించి ఆహ్వాన పత్రిక, ప్రసాదం అందజేశారు.

## షార్ట్ సరక్యూట్ తో ఇల్లు దగ్ధం

**హసన్ పర్తి,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త.** హసన్ పర్తి మండలం జయగిరి గ్రామంలో ఆదివారం రోజున కరంట్ షార్ట్ సరక్యూట్ తో ఇల్లు దగ్ధం అయినట్లు గ్రామస్తులు తెలియజేశారు. గ్రామానికి చెందిన బొజ్జ రాధమ్మ భర్త యాదగిరి గత ఐదు సంవత్సరాల క్రితం చని పొగ కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తుంది.ఈ క్రమంలో ఆదివారం రోజున ఉదయం కూలి పనికి వెళ్లగా మధ్యాహ్నం 1201గంటల



సమయంలో షార్ట్ సరక్యూట్ అయి ఇల్లు,నిత్యావసరసరుకులు,బట్టలు, 20,000 నగదు కాలి పోయినట్లు తెలియజేశారు.ఇల్లు కాలిపోయి నిరాశ్రయరాలైన రాధమ్మను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# విజన్ స్కూల్‌లో మండల స్థాయి సైన్స్ ఫేర్

**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:**



వెంకటాపురం మండల కేంద్రంలోని విజన్ స్కూల్ ఆధ్వర్యంలో ఈ రోజు మండల స్థాయి సైన్స్ ఫేర్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల నిర్వాహకులు శ్రీ వెంకటరామారావు బాహు బలేంద్రుని గారు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సైన్స్ ఫేర్‌లో వెంకటాపురం మండలానికి చెందిన విజన్ స్కూల్, విశ్వజ్యోతి స్కూల్ మరియు వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం సుమారు 450 మంది విద్యార్థులు 160 వినూత్న ప్రాజెక్టులతో తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థులు విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన వివిధ అంశాలపై సృజనాత్మక ఆలోచనలు, ఆవిష్కరణలు, సామాజిక సమస్యలకు పరిష్కార మార్గాలు, పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక అభివృద్ధి వంటి అంశాలపై ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. మండలంలోని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు సైన్స్ ఫేర్‌ను సందర్శించి విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో ఆత్మ విశ్వాసం పెంపొందించడమే కాకుం డా, సృజనాత్మకత మరియు పరిశోధనా దృక్పథాన్ని అభివృద్ధి చేస్తాయని అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి శాస్త్రీయ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. ఈ సైన్స్ ఫేర్ విజయవంతం కావడానికి సహకరించిన ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

# అభివృద్ధి చేయండి నిధులు ఇస్తా

**వాజేడు మండల సర్పంచులతో మంత్రి సీతక్క.**

**వాజేడులో పుష్కర్ ఘాట్ ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి.**





**ప్రభాత వార్త వాజేడు** గ్రామాల అభివృద్ధికి సహకరిస్తానని మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం వాజేడు పిఎసిఎస్ మాజీ ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జగన్నాధరాజు తల్లి ఇటీవలే అనారోగ్యం తో మృతి చెందాగ పరామర్శకు విచ్చేసిన మంత్రి సీతక్క ముందుగా పార్టీ సీనియర్ నాయకుడు ప్రసాద్ రాజు ఇంటి వద్ద ముఖ్య కార్యకర్తలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వాజేడు మండల సర్పంచ్ లతో మాట్లాడుతూ నిధుల వినియోగం సక్రమంగా చేసుకొని తన వద్దకు రావాలని వాజేడు మండలం అభివృద్ధికి మరిన్ని నిధులు ఇస్తానని ఆమె అన్నారు. పంచాయతీరాజ్ నుండి ఇప్పటికే పెండింగ్ నిధులు విడుదల చేసినట్లు రానున్న కాలంలో గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేపిస్తానని ఆమె అన్నారు. చెరుకూరులో సబ్ స్టేషన్ మంజూరు చేయాలని కార్యకర్తలు కోరగా సానుకూలంగా స్పందించిన ఆమె ప్రతిపాదనలతో రావాలని సూచించారు. రానున్న పుష్కరాలకు వాజేడు మండల కేంద్రం లో పుష్కర్ ఘాట్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వగా ముఖ్యమంత్రితో మాట్లాడి ఏర్పాటు చేపిస్తానని వాగ్దానం చేశారు. అనంతరం జగన్నాథ రాజు మరియు అతని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆమె వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కాకర్లపూడి విక్రాంత్ వర్మ, ఇర్స వడ్ల వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

# ప్రభుత్వ ఫలాలు పేదలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.

**మంత్రి సీతక్క.**

**మాజీ సొసైటీ చైర్మన్ తోట రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరిన బీఆర్ఎస్ నాయకులు.**





మంగపేట ఫిబ్రవరి22, ప్రభాతవార్త. మంగపేట మండలంలోని బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లోకి సుమారు 250 మంది బీఆర్ఎస్ నాయకులకు పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించిన మంత్రి సీత క్క మంగపేట మండలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి అధ్యక్షతనత లో వాడగూడెం గ్రామానికి చెందిన మాజీ సొసైటీ చైర్మన్ తోట రమేష్ ఆధ్వర్యంలో సుమారుగా 250 మంది వివిధ గ్రామాలకు చెందిన బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ సిద్ధంతాలకు ఆకర్షితులు అయ్యి ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి గడప గడప కు అందిస్తున్న విధానం పట్ల మేము కూడా భాగస్వామ్యం అవ్వాలి అని కాంగ్రెస్ పార్టీ లో చేరారు. అయినా వాళ్లకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అదేవిధంగా వాగుడ్డుగూడెం గ్రామం లో రవాణా, వ్యవసాయం కు తోడ్పాటు కలిగేవిధంగా ముందు చూపుతో ఆలోచన చేసి ఎస్టిమేషన్ వేపించి సుమారుగా రూపాయలు6 కోట్ల తో బీటి రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకం ఇందిరమ్మ ఇండ్లు సగటు పేద కుటుంబం కూడా డబల్ బెడ్రూమ్ ఇండ్ల లో ఉండాలి అనే బలమైన సంకల్పం తో ములుగు నియోజకవర్గం లో 5000 వేల ఇండ్ల ను తీసుకొచ్చిన మంత్రి సీతక్క మంగపేట మండలం లోని రామచంద్రుని పేట, బ్రాహ్మణ పల్లి గ్రామ లలోనీ లబ్దిదారులు ఈరోజు గృహప్రవేశం చేయగా ముఖ్య అతిధిగా హాజరై పాలకాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి వారికీ నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో. జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ జిల్లా చైర్మన్ రేగా కళ్యాణి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, రాష్ట్ర రవాణా శాఖ జిల్లా డైరెక్టర్ వసంత శ్రీనివాస్,జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు, అన్ని అనుబంధ సంఘల నాయకులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

# మండల పరిషత్ కార్యాలయంలో అగ్నిప్రమాదం

**కార్యాలయంలో ఎగిసి పడుతున్న మంటలు.**

**ప్రమాద స్థలాన్ని పరిశీలించి,**

**మంటలను అదుపులోకి తీసుకొచ్చిన పసర ఎస్. ఐ.**





**గోవిందరావుపేట, ప్రభాతవార్త.** మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం రోజున సుమారుగా 12.30 నిమిషాలకు స్టోర్ రూమ్ లో హఠాత్తుగా మంటలు చెలరేగాయి. ఆ పరిధిలో ఉన్న స్థానికులు చరవాణి ద్వారా, పసర ఎస్ ఐ. తాజ్‌ఉద్దీన్ కి సమాచారం అందించారు. ఎస్. ఐ. కార్యాలయానికి వెళ్లి మంటలను అదుపులోకి తీసుకురావాలని, ఆ శాఖలో ఉన్న సంబంధిత సామాగ్రి, పత్రాలు, కంప్యూటర్లు, పూర్తిస్థాయిలో ధ్వంసం కాకుండా, మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అలాగే ఇది ప్రమాదమా లేక ఎవరైనా ఆకతాయిలా చర్యనా తెలియాల్సి ఉంది. ఇది గమనించిన స్థానికులు అధికారులకు తెలియజేయగా కార్యాలయ తలుపులు తెరిచి మంటలను చూడగా అక్కడున్న హాస్టల్ పిల్లలు స్థానికులు మంటలను అదుపు చేస్తుండగా సమాచారం అందుకున్న అగ్నిమాపక దళం అక్కడికి చేరుకొని పూర్తిగా ఆర్పేశారు. కానీ కార్యాలయంలో సరైన భద్రత చర్యలు లేక కార్యాలయ సిబ్బంది సర్వీస్ రిజిస్టర్లు, అభివృద్ధి పనులకు సంబంధించిన రికార్డులు విలువైన కంప్యూటర్లు కాలిపోతే ఉద్యోగస్తుల పరిస్థితి ఇబ్బందికరంగా ఉండేది. ఇప్పటివరకు కార్యాలయంలో సరైన భద్రత చర్యలు, సీ.సీ కెమెరాలు లేకపోవడం కార్యాలయం చుట్టూ ఉన్న కిటికీలు అడ్డదడ్డంగా ఉండడం కార్యాలయ భద్రతకు ముప్పు వాటిల్లుతుందని మండలంలోని ప్రజలు చర్చించుకుంటున్నారు. వర్షాకాలంలో కూడా వర్షం నీరు కార్యాలయంలోకి చేరడం వేసవికాలంలో షార్ట్ సర్క్యూట్లు సర్వసాధారణంగా మారాయి. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు కనువిప్పు చేసుకుని కార్యాలయంలో ఉన్న రికార్డులు కంప్యూటర్లు ఇతర విలువైన అభివృద్ధి పనులకు సంబంధించిన రికార్డులకు ఉపాధి హామీ పనులకు సంబంధించిన రికార్డులకు రక్షణ కల్పించాలని మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలకు పర్మినెంట్ నైట్ వాచ్మెన్ లను నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ప్రేమ పేరుతో మైనర్ బాలికను మోసం చేసిన యువకుడిపై ఫోక్సో కేసు నమోదు

**ఎస్సై తిరుపతి.**

**బయ్యారం,,ఫిబ్రవరి22, ప్రభాతవార్త.** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని జాగత్రావు పేటకు చెందిన కుంజా మధు ప్రేమ పేరుతో మైనర్ బాలికను శారీరకంగా లోబర్చుకొని మోసం చేసిన యువకుడిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఓ మైనర్ బాలికను మాయ మాటలు చెప్పి శారీరకంగా లోబరుచుకున్న యువకుడిపై బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు ఆదివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నాగర్ కర్నూల్ ఘటనపై శాయంపేటలో నిరసన

. శాయంపేట, ఫిబ్రవరి 22,(ప్రభాతవార్త)

శాయంపేట మండలం కేంద్రంలోని వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లాలోని కమ్మెర గ్రామంలో రజక సామాజిక వర్గానికి చెందిన కుటుంబంపై జరిగిన దాడి ఘటనను ఖండిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రజక సంఘం మండల అధ్యక్షుడు జాలిగాపు అశోక్ మాట్లాడుతూ, కమ్మెర గ్రామంలో దేవాలయ దర్శనానికి వెళ్లిన బాధిత కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ అనుచరులు అవమానించి దాడి చేశారని ఆరోపించారు. ఘటనలో గణేష్ అనే యువకుడిని బంధించి వేధించడమే కాకుండా, కుటుంబ సభ్యులపై కూడా దాడి జరగడంతో రెండు నెలల పసికందు మృతి చెందినట్లు తెలిపారు. బాధిత కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ కేసు నమోదు చేయలేదని ఆరోపిస్తూ, వెంటనే సంబంధిత వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని



హెచ్చరించారు. ఈ నిరసనకు బహుజన సంక్షేమ సంఘం(బిఎస్ఎస్), అంబేద్కర్ విద్యార్థి సమైఖ్య( ఏబిఎస్ఎఫ్) సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమంలో మారపల్లి క్రాంతి కుమార్, రాయరాకుల మొగిలి, మొగం సుమన్, కొమ్మరాజు ప్రశాంత్, నాగుల పవన్ కళ్యాణ్, మారపల్లి విజయ్ కుమార్, సుధాకర్ (డాన్), రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి

భీమదేవరపల్లి: ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త)

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారంలో విషాద ఘటన చోటుచేసుకొంది. ప్రమాదవశాత్తు గ్రామంలోని 11 కెవి విద్యుత్ వైర్ తెగిపడి ఇతర వైర్లపై పడింది. అదే సమయంలో తన ఇంటి వద్ద పిండి మిషన్ నడిపిస్తున్న శ్రీరామోజు వెంకటేశ్వర్లు (55) విద్యుత్ షాక్ కు గురై అక్కడిక్కడే మృతి చెందాడు. అంతసేపు తమతో ఉన్న వెంకటేశ్వర్లు అకస్మాత్తుగా మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై ముల్కనూర్ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అడవిలో అక్రమ తవ్వకాలు

తండావాసులు చూడడంతో పరారు

గూడూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



మండలంలోని సీతానాగారం సమీప అటవీ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు కొందరు అక్రమ తవ్వకాలకు పాల్పడిన సంఘటన చర్చనియాంశంగా మారింది. గూడూరు అటవీరెంజిలోని మర్రిమిట్ట బీట్‌లోకి వచ్చే రాళ్లవాగు పరీవాహక ప్రాంత అడవిలో ఈ తవ్వకాలకు పాల్పడ్డారు. అయితే సమీపంలోనే ఉన్న తండావాసులు దీనిని గమనించి సదరు వ్యక్తులను ప్రశ్నించడమే కాకుండా అటవీ, పోలీసు శాఖ వారికి సమాచారం ఇవ్వడంతో వారు అక్కడి నుండి ఉడాయించినట్లు తెలిసింది. గూడూరు-భూపతిపేట మార్గంలోని రాళ్లవాగు వంతెనకు సమీపంలోని అటవీ ప్రాంతంలో శనివారం అర్ధరాత్రి సమయంలో జెసిబి సాయంతో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు తవ్వకాలు చేపట్టారు. అక్కడికి దగ్గరలోనే ఉన్న భూక్యదస్రుతండాలో అదే రాత్రి పెళ్లి ఊరేగింపు జరుగుతున్న సమయంలో కొందరు యువకులు అడవీలో జెసిబితో పనులు చేస్తున్నట్లు గుర్తించి అక్కడికి వెళ్లి పరిశీలించినట్లు తెలిసింది. అక్కడ రోడ్డుపై కాపలాగా ఉన్న వ్యక్తులను తండా యువకులు ప్రశ్నించగా ఈ ప్రాంతం నుండి రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం ఉన్నందున నిఘా వేసి ఉన్నట్లు చెప్పినట్లు తెలిసింది. వీరి వాలకాన్ని అనుమానించిన తండా యువకులు జెసిబి తవ్వకాల గురించి అటవీశాఖ, పోలీసుశాఖ వారికి సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. ఈ క్రమంలో గూడూరు అటవీ సిబ్బంది అక్కడి చేరుకోవడంతో అప్పటికే తవ్వకాలకు పాల్పడిన వ్యక్తులు అక్కడి నుండి ఉడాయించినట్లు తండా యువకులు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు అటవీ ప్రాంతానికి చేరుకోవడానికి ద్విచక్రవాహనాలు, కార్లు ఉపయోగించినట్లు తెలిసింది. అయితే సదరు వ్యక్తులు అర్ధరాత్రి వేళ రహస్యంగా జరిపిన ఈ తవ్వకాలు గుప్త నిధుల కోసమా? లేక ఇంకా ఏదైనా కారణం ఉందా అన్న విశయం చర్చనియాంశంగా మారింది. ఈ సంఘటన గురించి ఆదివారం ఉదయం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో విశయం వైరలయింది. తవ్వకాలకు పాల్పడిన వారు ఉపయోగించిన వాహనాల ఫోటోలను కూడా కొంతమంది ఆ రాత్రి తమ సెల్‌ఫోన్‌లలో బంధించినట్లు తెలిసింది. ఇలాంటి వాటి ఆధారంగా పోలీసులు ఈ వ్యవహారంపై ఆరా తీస్తే కానీ తవ్వకాల వెనక ఉన్న కారణాలు బయటకు వచ్చే అవకాశం ఉంది.

## తెలంగాణలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోంది

.బాన్సువాడ బాధితులను పరామర్శించడానికి వెళ్తున్న రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అరెస్ట్ అన్యాయం...హనుమకొండ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం.

ఫిబ్రవరి 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్





:బాన్సువాడలో హిందువుల పై జరిగిన రాళ్లదాడి బాధితులను, అదేవిధంగా కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి ని పరామర్శించడానికి వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ని కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల సహాయంతో అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని బీజేపీ తీవ్రంగా ఖండించింది. ఈ నిరంకుశ చర్యకు నిరసనగా ఆదివారం హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమకొండ చౌరస్తాలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి, రోడ్ పై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొలను సంతోష్ రెడ్డి మరియు రావు పద్మ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. తెలంగాణలో నిన్న జరిగిన సంఘటనలు కాంగ్రెస్ ప్రభుత్వ ఓటు బ్యాంక్ రాజకీయాలకు పరాకాష్ట అని, రాష్ట్ర పోలీసు యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఐఎం పార్టీకి తొత్తుగా మారిందని విమర్శించారు. 1975లో ఇందిరా గాంధీ హయాంలో విపక్ష నేతల గొంతు నొక్కిన చీకటి రోజులను రేవంత్ సర్కార్ గుర్తు చేస్తోందని, రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోంది. బుజ్జగింపు రాజకీయాల కోసం హిందువులపై దాడులు జరుగుతున్నా పట్టించుకోని ప్రభుత్వం, ప్రశ్నించే వారిని లక్ష్యంగా చేసుకుని అక్రమ అరెస్టులకు పాల్పడుతోంది. ఒకవైపు చేతిలో రాజ్యాంగం పట్టుకుని నీతులు వల్లిస్తూనే, మరోవైపు రాజ్యాంగ స్ఫూర్తిని కాంగ్రెస్ కాలరాస్తోంది. బాన్సువాడలో హిందువుల ఇళ్లపై జరిగిన అమానుష దాడిని ఖండించాల్సింది పోయి, బాధితులకు మనోధైర్యం కల్పించడానికి వెళ్తున్న రాంచందర్ రావు ని అడ్డుకోవడం ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి. హిందూ సమాజం ఏకమైతే తమ ప్రభుత్వ పునాదులు కదులుతాయన్న భయంతోనే కాంగ్రెస్ ఇలాంటి కుటిల రాజకీయాలు చేస్తోంది, అరెస్టులతో బీజేపీ కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీయలేరని హెచ్చరిస్తున్నా. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ జిల్లా పదాధికారులు నర్మెట్ట శ్రీనివాస్ రావు గౌడ్, బొమ్మసాని అనిల్, కొండెం రవీంద్ర రెడ్డి, కేతిపల్లి సంపత్ రెడ్డి, అరణ్య రెడ్డి, గొర్రె ఓం ప్రకాష్, కురిమిండ్ల సదానందం, కొల్లూరి ఆదిత్య సాయి, డివిజన్ అధ్యక్షులు కల్యాణ్, బాల్నే రేవంత్, ఉషా రెడ్డి, రఘుపతి, ఆడెపు రాజు, రాజ్ కుమార్, సిరికొండ కవిత, సంపత్, తదితర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




## మెపా రాయపర్తి మండల ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సతీష్ ముదిరాజ్ మృతి తీరని లోటు.

రాయపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 22



జాతి సేవకులకు మెపా అండగా ఉంటుంది. మెపా రాష్ట్ర పులి దేవేందర్ ముదిరాజ్ ఇటీవల కాలంలో వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం, కొండాపూర్ గ్రామానికి చెందిన మెపా లీనిశితి( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) రాయపర్తి మండల ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సతీష్ ముదిరాజ్ ఇటీవల గుండెపోటు తో మరణించారు. ఆదివారం ఆయన దశదిన కర్మ నాడు మెపా రాయపర్తి మండల అధ్యక్షులు సోడెపు శ్రీనివాస్ ముదిరాజ్, వరంగల్ జిల్లా మెపా ఉపాధ్యక్షులు చెవ్వు సతీష్ ముదిరాజ్ ల సమాచారం మేరకు.. మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్, సిరబోయిన సారంగపాణి ముదిరాజ్, దుండి అశోక్ ముదిరాజ్ లతో పాటు స్థానిక మండల ,గ్రామ ముదిరాజ్ పెద్దల్యదర్శి నీరటి రాజు ముదిరాజ్, సిరబోయిన సారంగపాణి ముదిరాజ్, మహబూబాబాద్ జిల్లా మెపా అధ్యక్షులు దుండి అశోక్ ముదిరాజ్, చిరుత వెంకటేశ్వర్లు ముదిరాజ్ లతో పాటు కనుకుంట్ల సతీష్ చంద్ర ముదిరాజ్ భార్య అనూష, కూతురు తన్విక, తల్లి తండ్రులు: కనుకుంట్ల లక్ష్మి నారాయణ రాజమ్మ తమ్ముడు: శ్రవణ్ చంద్ర ముదిరాజ్, కొండాపురం సర్పంచ్ !! ఫిషరీస్ ఛైర్మన్ కనుకుంట్ల మంజుల అశోక్ ముదిరాజ్, కొండాపురం గ్రామ ముదిరాజ్ కుల పెద్ద మనిషి కొండా యాకయ్య ముదిరాజ్, గైరబోయిన నవీన్ ముదిరాజ్, కనుకుంట్ల రాజ్, యాకన్న, మురళి, చంటి కుమార్, శ్రీను ముదిరాజ్ లతో పాటు కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణకు కేంద్రాలు వాకింగ్ మైదానాలు

గూడూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



వివిధ సామాజిక వర్గాల వారి మధ్య అంతరాలను, తరతమ భేధాలను అడ్డు తొలిగించి ఆరోగ్యాన్ని అందించడంతో పాటు మంచి క్రమశిక్షణను అందించే కేంద్రాలుగా వాగింగ్ మైదానాలు వేదికలవుతున్నాయని వాకర్స్ ఇంటర్నేషనల్-303 గవర్నర్ డాక్టర్ పుల్లూరు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. స్థానిక ఎపిజె అబ్దుల్‌కలాం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. వాకర్స్ అసోసియేషన్‌లు ఆరోగ్య పరిరక్షణ దిశగా ముందుకు సాగుతూనే సామాజిక కార్యక్రమాలను కూడా నిర్వహించి పలువురికి ఆదర్శంగా నిలవాలన్నారు. వాకింగ్ పేరుతో గ్రౌండ్‌లో కలిసే వారంతా మంచి క్రమశిక్షణ, పరస్పర ప్రేమాభిమానాలను పంచుకునే వారిగా తయారవుతారన్నారు. సామాజిక కార్యక్రమాలు చేపట్టే విశయంలో అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్‌కు వాకర్స్ ఇంటర్నేషల్ సహకారం ఉంటుందన్నారు. అనంతరం ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న అసోసియేషన్ సలహాదారు కన్న వెంకటేశ్వర్లును సామూహికంగా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ముయ్యబోయిన వెంకన్న, ముక్తవరం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మండల వెంకటేశ్వర్లు, ఊకె లక్ష్మయ్య, కార్యదర్శులు నూనావత్ వీరన్న, వాంకుడోతు గోపినాథ్, పెనుక ప్రభాకర్, కోషాధికారి బత్తుల శ్రీనివాస్, సలహాదారులు సంగెపు స్వామి, ఐలబోయిన వీరయ్య, ముంజాల పూర్ణచందర్, పేరాల రాము, గజ్జి మల్లయ్య, సిహెచ్ దేవేందర్‌రావు, బెజ్జం రమేష్, మడిపెద్ది భాస్కర్, వడ్డోజు రాజలింగాచారి, మాజీ అధ్యక్షుడు బాలునాయక్, సభ్యులు పాల్గొన్నారు.

# శివ భక్త మార్కండేయ దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం

**కరపత్రం ఆవిష్కరించిన అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు**

**ఈ నెల 24 న శివపార్వతుల శాంతి కళ్యాణం**

**హాజరుకానున్న మంత్రి కొండ సురేఖ, మేయర్ సుధారాణి**

వరంగల్ బ్యూరో ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

వరంగల్ నగరంలోని 34 డివిజన్ శివనగర్ లోని శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయం ద్వితీయ వార్షిక మహోత్సవం నేడు 23 సోమవారం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పద్మశాలి భవన



సమితి అధ్యక్షుడు, వడ్నాల మల్లయ్య, కన్వీనర్ వడ్నాల సదానందం, ప్రధాన కార్యదర్శి బుదారపు భాస్కర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం భక్త మార్కండేయ దేవాలయంలో ద్వితీయ వార్షికోత్సవం కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ నేడు సోమవారం ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం రక్షాబంధనం, 24 న దేవత హవనము, బలి ప్రధానం, పూర్ణాహుతి శివపార్వతుల శాంతి కళ్యాణం, మహా దాశిర్వచనము అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తెలిపారు. ద్వితీయ వార్షికోత్సవ మహోత్సవానికి మంత్రి కొండ సురేఖ మురళీధర్ రావు, మేయర్ గుండు సుధారాణి, హాజరవుతున్నారని తెలిపారు. కరపత్రం ఆవిష్కరణలో పద్మశాలి భవన సమితి కోశాధికారి పాశికంటి రవికుమార్,పద్మశాలి పరపతి సంఘం ఉపాధ్యక్షుడు పాశికంటి రాజేశ్వరరావు, ఆర్గనైజర్ రాపెల్లి చంద్రమోళి, పరపతి సంఘం సహాయ కార్యదర్శి చిదురాల రాజలింగం, మిట్టపల్లి కోటేశ్వరరావు, బత్తుల సత్యం, పూజారులు ముదిగొండ అభిషేక్ శర్మ, ముక్కు కృష్ణ శర్మ, కస్తూరి శ్రీనివాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పోటి పరీక్షలకు అరవింద స్కూల్ విద్యార్థులు

వరంగల్ సిటీ ఫిబ్రవరి22 ప్రభాతవార్త



నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ జాతీయస్థాయి పోటీ పరీక్ష వ్రాసినట్లు పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య తెలిపారు. ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ సంస్థ డైరెక్టర్ అంతోటి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి పోటీ పరీక్ష ఆదివారం హైదరాబాద్ లోని శేర్ లింగంపల్లి లో గల శ్రీ విద్యాస్ అభ్యసన ద స్కూల్ లో జరిగాయి.ఈ సందర్భంగా కరస్పాండెంట్ నర్సయ్య మాట్లాడుతూ గత నెలలో జరిగిన జిల్లా స్థాయి పోటీ పరీక్షల్లో 35 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 6 గురు విద్యార్థులు నాయిని విజయలక్ష్మి మ్మ,వనం అద్విక్,దారపొయిన అక్షి త్, వనం తన్మయ శ్రీ,కావటి హరిత కొడకండ్ల విరాట్ కుమార్ జాతీయస్థాయి పోటీ పరీక్షకు ఎంపికయ్యారని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ఇలాంటి జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో పాల్గొనడం ద్వారా వారి మేధస్సుకు పదును పెట్ట వచ్చునని తెలిపారు. ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ సంస్థ డైరెక్టర్ అంతోటి రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి వారిలో పోటీతత్వాన్ని పెంపొందించుటకు ఈ పోటీ పరీక్ష ఒక వేదికగా నిలుస్తోంది అని తెలిపారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీలలో అభినవ నేతాజీ కి కాంస్య పథకం

గీసు గొండ ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సీఎం కప్ రాష్ట్రస్థాయి యోగ పోటీలలో అభినవ నేతాజీకాంస్య పతకం గెలుచుకున్నాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పల్లె నుంచి పట్టణం వరకు క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు "స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ," చీఫ్ మినిస్టర్ కప్ 2025 రెండవ ఎడిషన్ క్రీడా పోటీలు ప్రభుత్వం నిర్వహించారు.అందులో భాగంగా ఈ నెల 21 22 తేదీల్లో హైదరాబాదులోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అండర్ 19 యోగా పోటీలలో ఆర్టిస్ట్ యోగ విభాగం లో వరంగల్ జిల్లాకు గీసుగొండ మండల కేంద్రానికి చెందిన "అడుప అభినవ నేతాజీ "కాంస్య పతకం (బ్రాంజ్ మెడల్) కైవసం చేసుకున్నాడు. క్రీడా నిర్వాహకులు అభినవ నేతాజీ కి బ్రాంజ్ మెడల్ సర్టిఫికెట్ ను బహుకరించారు యోగా కోచ్ లు బొలిశెట్టి కమలాకర్, పాకాల రవీందర్, శ్రీనివాస్, కోట రజిత, పాష అభినవ నేతాజీకి అభినందనలు తెలిపారు

# అపురూప స్మృతుల సందడి

**పూర్వ విద్యార్థుల కలయికలో ఆత్మీయత వెల్లివిరిసింది**

**- పొలిమేర జయరావ్**

ధర్మసాగర్, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త):

అపురూపమైనది వెలకట్టలేనిది పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక అని ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు పీఠాధిపతులు పొలిమేర జయరావ్ అన్నారు. ఆదివారం మండలంలోని ఏలుకుర్తి గ్రామం తంగేడి రిసార్ట్‌లో నిర్వహించిన జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల ధర్మసాగర్ 1981-82 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ధర్మసాగర్ ముద్దుబిడ్డ జయరావు అంచెలంచెలుగా ఎదిగి ఎలూరు పీఠాధిపతిగా కొనసాగుతున్నందుకు సహచర మిత్రులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 45 సంవత్సరాల కాలంలో కలిసి గడిపిన మధుర జ్ఞాపకాలను మళ్లీ ఒక వేదికపై పంచుకోవడం ఎంతో ఆనందదాయకం. ఈ అనుబంధాన్ని ధనంతో కొలవలేము అని అన్నారు.ప్రస్తుతం ప్రతి ఒక్కరూ కుటుంబ జీవనంలో ఒత్తిళ్లు వేదనలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యంత ముఖ్యమని సూచించారు. ఎల్లప్పుడూ నవ్వుతూ నడక వంటి శారీరక వ్యాయామాలను అలవాటు



చేసుకుంటూ పిల్లా పాపలతో సంతోషంగా శేష జీవితాన్ని గడపాలని కోరారు.అనంతరం ఉద్యోగ విరమణ పొందిన పూర్వ విద్యార్థులను ఘనంగా సత్కరించారు.ఈ సమావేశంలో వేల్పుల చిన్ని నాగవెల్లి సుధాకర్ డాక్టర్ వంగ సత్యనారాయణ బొందుగుల విక్రమ్ రాజ్ బొడ్డు వాసుదేవ్ షేక్ మస్తాన్ బాబా పోలుమేర ప్రభుదాస్ బొడ్డు ప్రసాద్ కొట్టే సుధాకర్ బొడ్డు కరియప్ప విలేఖరి బొడ్డు ఇమ్మానుయేల్ బేర దేవేందర్ గంగారపు విజయ ఇంద్రావతి, అరుణ సరోజన హైమ సుధారాణి కృప తదితరులు పాల్గొన్నారు.పూర్వ విద్యార్థుల కలయికతో ఆత్మీయత స్నేహబంధం మరింత బలపడిందని పాల్గొన్న వారు ఆనందం వ్యక్తం చేశారు.




## గాయపడిన గీత కార్మికుడికి ఆర్థిక సాయం

వర్ధన్నపేట/22 ఫిబ్రవరి ప్రభాత వార్త



ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి పడి రెండు కాళ్లు విరిగిన ల్యాబర్తి గ్రామ గీత కార్మికుడు నళ్ళం సుధాకర్ గౌడ్కు పరిస్థితిని గమనించి సంగారెడ్డి వాస్తవ్యులు పోగుల భార్గవ రమ తన వంతుగా వారి కి రూ. 11,000 ఆర్థిక సాయాన్ని గట్టు నరేష్ గౌడ్ ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా ల్యాబర్తి గౌడ సంఘం తరఫున భార్గవ రమ కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. గౌడ సంఘం అధ్యక్షులు బత్తిని రాజబాబు గౌడ్, ఉపాధ్యక్షులు కోయటి కుమారస్వామి, సలహాదారు బత్తిని జంపయ్య గౌడ్, వెంకట్రావుపల్లి సర్పంచ్ కుల్లా పావని యాకాంతం, కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి రమేష్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఆరూరి

వర్ధన్నపేట/ఫిబ్రవరి 22 ప్రభాత వార్త



వర్ధన్నపేట మండలం లోని చెన్నారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన బర్ల సాయిలు కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే విధంగా ఇదే గ్రామానికి చెందిన సుతారి విష్ణుమూర్తి కుమారుడైన సుతారి గణేష్ అనారోగ్యంతో చనిపోగా అతని కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సాయం అందించి వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తుల్లా కుమారస్వామి వర్ధన్నపేట మున్సిపల్ కౌన్సిలర్లు గుజ్జ వీర రాఘవరావు, తిరుపతి సురేష్, మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, రైతు కరీంనగర్ ఉపసర్పంచ్ క్రాంతి, వార్డు సభ్యులు బర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## మచ్చాపూర్ లో 15 ఫైనాన్స్ నిధుల నుండి 3 లక్షలతో పైప్ లైన్ పనులు ప్రారంభం

గీసుగొండ ప్రభాతవార్త

గీసుగొండ మండలంలోని మచ్చాపూర్ గ్రామంలో15వ ఫైనాన్స్ నిధుల నుండి పైపు లైన్ పనులు ప్రారంభం చేస్తున్న గ్రామ సర్పంచ్ బోడకుంట్ల మానస ప్రకాష్ . ఇందులో భాగంగా గ్రామ వార్డు సభ్యులు సట్ల శ్రీనివాస్, ఎద్దు శ్రీనివాస్, దేశిని అనిల్ , మొగసని కేత , నామిండ్ల పరంజ్యోతి , పత్తిపాక లింగమూర్తి, నారాయణ, భాస్కర్,కో ల కుమార్, శ్రీనివాస్, యాకయ్య. గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు .



# అభయాంజనేయస్వామి దేవాలయం సుందరంగా తీర్చిదిద్దుతా

**- వార్డులో అభివృద్ధి పనుల ప్రారంభం**
**- మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్**



**జనగామ టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**

జనగామ పట్టణంలోని 22వార్డులో గల అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని తన సొంతఖర్చులతో నిర్మాణ పనులన్నీ పూర్తిచేసి సుందరంగా తీర్చిదిద్ది దేవాలయంలో ఆహ్లాదకర వాతావరణ ఉండేవిధంగా చర్యలు చేపడతానని జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వార్డులోని యువకులు మహిళలు కాలనీ పెద్దలు అందరితో అభయాంజనేయ స్వామి దేవాలయంలో కల్లేపల్లి నరసింహులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ గతంలో గుడినిర్మాణ పనులు స్థానిక యువకులు స్థలాన్ని ప్రభుత్వం ద్వారా సేకరించి నిర్మాణ పనులు చేపట్టారని, కొన్ని పనులు అసంపూర్తిగా ఉన్న విషయాన్ని స్థానిక యువకులు తన దృష్టికి తీసుకరాగా, గుడి నిర్మాణ పనులు సొంత ఖర్చులతో పూర్తిచేసి అహ్లాదకర వాతావరణం నెలకొలిపేలా చూస్తానని తెలిపారు. ఈసందర్భంగా బాణాపురం వెంకటేశ్వర దేవాలయ ప్రధాన అర్చకులు సిద్ధాంతి శ్రీకృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించగా అభివృద్ధి పనులకు చైర్‌పర్సన్ శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో విశిష్ట అతిథిగా కౌన్సిలర్ బూడిది జ్యోతి, కడకంచి మధుసూదన్, గొట్టం శ్యామ్ సుందర్‌రెడ్డి, గడ్డం మల్లయ్య, దూసరి నాగరాజు, తోటకూరి మైసయ్య, కూకట్ల ఐలయ్య, కాలి శ్రీశైలం, ఉదయ్, కూకట్ల కాశీ, యాసరాబోయిన నాగరాజు, బూరెల్లి సోమయ్య, గవ్వల మల్లయ్య, రిటైర్డ్ ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, ఇక్కిరి రాములు, బొడ్డు సిద్ధులు, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

--------------------------------

# జాతీయ శిక్షణ తరగతుల్లో పాల్గొన్న లకావత్ ధన్వంతి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ వికారాబాద్‌లో జాతీయస్థాయిలో నిర్వహించిన డీసీసీ అధ్యక్షుల ప్రత్యేకశిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా పదిరోజులపాటు నిర్వహిస్తున్న ఈ శిక్షణలో ప్రజాసమస్యలు, పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. ఈసందర్భంగాముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనగామ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల్లో రెండు మున్సిపాలిటీ స్థానాలను గెలుచుకున్న సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ ను అభినందించారు.141 సంవత్సరాల గొప్ప చరిత్ర కలిగిన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ దేశానికి స్వాతంత్రం సాధించడంలోనే కాకుండా, భారత ప్రజాస్వామ్యానికి మార్గదర్శకంగా నిలిచిందని ఈ






సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, రాజ్యాంగ పరిరక్షణలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ డీసీసీ అధ్యక్షులు జిల్లాల్లో పార్టీకి ప్రధాన ఆధారంగా ఉండాలని, అందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీని ముందుకు నడిపించాలని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. డీసీసీ అధ్యక్ష పదవి హోదా కాదని, అది ఒక బాధ్యత అని పేర్కొంటూ, కష్టపడి పనిచేసే నాయకత్వానికే భవిష్యత్తు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ శిక్షణ ద్వారా గత పోరాటాల నుంచి స్ఫూర్తి పొందుతూ, భవిష్యత్తులో ప్రజల మధ్య మరింత బలంగా పనిచేయడానికి నాయకత్వాన్ని సిద్ధం చేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

# ఒకేవార్డుకు చెందిన ముగ్గురు యువకులు కౌన్సిలర్లుగా ఎన్నిక..!

**- ఘనంగా మున్సిపల్ కౌన్సిలర్ల అభినందన సభ**



**జనగామ టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**

జిల్లా కేంద్రంలోని 1వ వార్డులో ఆదివారం ముగ్గురు మున్సిపల్ కౌన్సిలర్ల ఆత్మీయ అభినందన సభను ఘనంగా నిర్వహించారు. 1వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన సజ్జ దుర్గా ప్రసాద్, 2వ వార్డు కౌన్సిలర్ రామగళ్ల విజయ్ కుమార్, 26వ వార్డు కౌన్సిలర్ సేవెల్లి మధుసూదన్‌కు వార్డు ప్రజల ఆధ్వర్యంలో శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 1వ వార్డుకు చెందిన ముగ్గురు యువకులు ప్రస్తుతం 1, 2, 26 వార్డుల నుంచి మున్సిపల్ కౌన్సిలర్లుగా గెలుపొందడం గర్వకారణం అన్నారు. వీరు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయా వార్డులతో పాటు 1వ వార్డు అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా వార్డు ప్రజలందరి కోరిక మేరకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే స్మారక పక్కా భవన నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత కన్నారపు శివశంకర్ వహించగా, కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు తాళ్లపల్లి వెంకటరత్నం, కన్నారపు ఉపేందర్, కన్నారపు పరశురాములు, గంగారపు జితేందర్ , పిట్టల రాజేశ్, చెన్నోజు సుందరయ్య, చింతల మహేష్, కత్తి నర్సయ్య, తాళ్లపల్లి సురేష్, మోతె అయిలయ్య, కన్నారపు కృష్ణ వాసు, కొలిపాక కిరణ్, తాళ్లపల్లి ఎల్లేశ్, సజ్జ ఆంజనేయులు, గంటా నంది బాబు, ప్రదీప్, రాజేందర్, యాదగిరి, మంద పరశురాములు, శంకం సింగ్, గండి నాగరాజు, ఎల్లయ్య, శంకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

---

# మృతుడి కుటుంబానికి పరామర్శ

**తరిగొప్పుల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**

ఉపాధికోసం విదేశానికి వెళ్లి కుటుంబాన్ని పోషించు కుంటున్న తరిగొప్పుల మండలపరిధిలోని మాన్‌సింగ్ తండా వాసి భూక్య శ్రీను (46)దుబాయ్ లో గురువారం అనుమానాస్పదంగా మృతిచెందగా ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న మండల నాయకులు ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, జిల్లా నాయకత్వం ద్వారా మృతదేహాన్ని అతి తొందరగా గ్రామానికి తీసుకువచ్చే విధంగా చూస్తామని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. పరామర్శించిన వారిలో గ్రామ సర్పంచ్ కత్తుల



కొమురయ్య, మాజీ ఎంపిటిసి భూక్య జుమ్లాల్, మాజీ సర్పంచ్‌లు ముక్కెర బుచ్చి రాజు, నంద్యా నాయక్, ఎస్టీ సెల్ నాయకుడు చందులాల్, బిచ్చా నాయక్ తదితరులు ఉన్నారు.

## జనగామ వార్త



# ప్రశాంతంగా ముగిసిన ఉమ్మడి గురుకులాల ప్రవేశపరీక్ష



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ జిల్లా పరిధిలో తెలంగాణ రాష్ట్రంలోని గురుకులాల్లో ప్రవేశం కోసం నిర్వహించే (టీజీసెట్)-2026 ప్రవేశ పరీక్షను ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కోఆర్డినేటర్ పి.శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 1గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించిన ఉమ్మడి గురుకులాల ప్రవేశ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 1779మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, అందులో 1692మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. పరీక్షకు 87మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పరీక్షలను పాలకుర్తి (గర్ల్స్), జనగామ (బాయ్స్), జఫర్‌ఘడ్ (బాయ్స్), ఘనపూర్ (బాయ్స్) కేంద్రాలలో నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వం, జిల్లా పరిపాలన యంత్రాంగం, పోలీస్‌శాఖ సమన్వయంతో పరీక్షా కేంద్రాల్లో తగిన భద్రతా ఏర్పాట్లు, శాంతి భద్రతల పరిరక్షణ, పరిపాలనా సహకారం సమర్థవంతంగా అందించబడినట్లు అధికారులు పేర్కొన్నారు. పరీక్షను సజావుగా నిర్వహించేందుకు సహకరించిన జిల్లా యంత్రాంగం, పోలీస్‌శాఖ సంబంధిత అధికారులకు జిల్లా కన్వీనర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల విజ్ఞాన వినోద విహారయాత్ర

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**



చారిత్రాత్మక పట్టణమైన హైదరాబాద్‌లోని పర్యటక ప్రాంతాల్లో చార్మినార్, మక్కా మసీదు, బిర్లా ప్లాంటోరియమ్ గండిపేటలోని ఓసియన్ పార్క్‌ను కట్కూర్, విఎస్ఆర్‌నగర్, చిన్న రామన్‌చర్ల ప్రాథమిక పాఠశాలలు విద్యార్థులను విజ్ఞాన విహారయాత్రకు తీసుకెళ్లటం జరిగిందన్నారు. తిరుగు ప్రయాణంలో ప్రసిద్ధ స్వర్ణగిరి దేవాలయాన్ని సందర్శించి విహార యాత్రను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల మానసిక ఉల్లాసంకు, విజ్ఞానం పెంచుకోవడానికి ప్రత్యక్ష అనుభవాలా ద్వారా. ఈ విహారయాత్రలు తోడ్పడుతాయని తెలిపారు. ఈ విహారయాత్రలో కట్కూర్ ప్రధానోపాధ్యాయులు శ్రీవాస్‌రెడ్డి, విఎస్ఆర్‌నగర్ ప్రధానోపాధ్యాయులు కృష్ణ దాస్యం, చిన్నరామన్‌చర్ల ప్రధానోపాధ్యాయులు రాములమ్మ, ఎంపిపిఎస్ కట్కూరు, విఎస్ఆర్ నగర్‌ల ఎపిపిసి చైర్మన్ సూరరాధ, ఉపాధ్యాయులు రవీంద్రరెడ్డి, రవళి, రాజేందర్ కుమార్ పాల్గొన్నారు.

# బారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

**నర్సంపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి నేటికీ 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఫిబ్రవరి 27న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరుగు సభను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అన్నారు. అందుకు సంబంధించిన డోర్ పోస్టర్లను పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1925లో కమ్యూనిస్టు పార్టీ తన మొదటి మహాసభను జరుపుకొని నేటికీ వందేళ్లు పూర్తి అయ్యాయి దేశాన్ని బ్రిటిష్ వలస పాలకుల చూడల ప్రభువును సంస్థానాధీశులు స్థానిక రాజులు వచ్చి నిరంకుశంగా పరిపాలన సాగిస్తున్నప్పుడు ఈ కమ్యూనిస్టు పార్టీ దేశ ప్రజలకు ఎర్రజన్నాగా



పరిచయం అయిందని దేశానికి బ్రిటిష్ పాలకుల నుండి స్వాతంత్రం స్వేచ్ఛ కావాలని నినదించింది తదనంతర కాలంలో పార్టీ దున్నేవానికి భూమి అనే విప్లవకరణ నినాదాలు ఇచ్చి సమాజా మోలిక మార్పులో కీలక అంశంగా ఉన్నటువంటి భూమి సమస్యను తన పార్టీ ఏజెండాగా చేసుకొని ప్రజలను కోసం పోరాటాలలోకి దింపి అసంఖ్యాక విజయాలు సాధించడం జరిగిందన్నారు. నూనుగు మీసాల వయసులోనే కాలంలోనే కమ్యూనిస్టు పార్టీ అనేక నిర్బంధాలకి గురి రావడం అనేక కుట్ర కేసులకు బలి కావడం జరిగింది బ్రిటిష్ వలస పాలకుల కాలంలోనే బొంబాయి నగరాలలో వెలిసిన పారిశ్రామిక కేంద్రాలలో పనిచేస్తున్న కార్మిక హక్కుల కోసం కమ్యూనిస్టులు తీవ్రంగా పోరాటాలు చేశారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టు విప్లవకర్ల పోరాటాలు సరైన మార్గమని ఆ పోరాటాలలో ప్రజలు ప్రజాస్వామిక వాదులు పాల్గొనాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకుల సంఘం జిల్లా నాయకులు భోగి సారంగపాణి డివిజన్ నాయకులు సాంబన్న వెంకన్న ఐఎఫ్టియు డివిజన్ కార్యదర్శి గొర్రె ప్రదీప్ రవికుమార్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతోనే కెనాల్ పనుల నిలిపివేత

**నర్సంపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతోనే కెనాల్ పనులు నిలిపివేశారని తెలంగాణ రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి అన్నారు. ఆదివారం నర్సింగాపురం, ఇటుకలపల్లి, నారక్కపేట రైతుల ఆధ్వర్యంలో నర్సంపేట మండలం ఇటుకలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల కెనాల్‌ను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ యొక్క కెనాల్ దేవాదుల ఎత్తిపోతల పథకం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ప్యాకేజీ 5 కెనాల్ నల్లబెల్లి మండలం గొల్లపల్లి గ్రామం నుండి మేడపల్లి, ఇటుకలపల్లి, ఆకుల తండా, ముతోజుపేట మరియు రాజుపేట వరకు ఈ యొక్క కెనాల్ ద్వారా సాగునీరు అందించాలని, గత ఆరు సంవత్సరాల క్రితం నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. కానీ సంబంధిత ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్ మధ్యలోనే నిర్మాణం వదిలేయడం



జరిగిందన్నారు. ఇప్పటికైనాను సంబంధిత ఇరిగేషన్ అధికారులు, ప్రభుత్వ అధికారులు స్పందించి వెంటనే నిర్మాణం చేపట్టాలన్నారు. నర్సింగాపురం ఇటుకలపల్లి నారక్కపేట రైతులు కెనాల్ వద్ద నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. లేనియెడల దశలవారీగా రైతుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు గొర్రె మొగిలి, వాడుకారి చంద్రరావు, భూసాని నరసింహస్వామి , భర్తీపాక మధు ,నూకలమర్రి మహేందర్ ,లి. బాలాజీ, ఇటుకలపల్లి గ్రామపంచాయతీ 9వ మరియు 10వ వార్డు మెంబర్లు ఈర్ల అనిల్ కుమార్ మరియు లింగదారి శంకర్ , రైతులు చెన్నమల ఆలోచన, ఓదెల ఐలయ్య ,ఓదెల అశోక్, జన్ను మధు, ఎదునూరి కుమారస్వామి, సోనబోయిన కుమారస్వామి, ఇండ్ల కొమ్మలు, మండల రాజు, ఎదురబోయిన మహేష్, బూస విజేందర్ ,లింగదారి విజేందర్, పోగుల కుమార్ రైతులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్‌పర్సన్‌ను సన్మానించిన ఐక్యవేదిక

**నర్సంపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం లక్ష్మి రామానంద్‌లను తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ మండల టౌన్ పాల్గొని వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పంజాల వెంకట్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి పెండం లక్ష్మిరామనంద్ కుటుంబం నర్సంపేట డివిజన్లో గత 50 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేసి వస్తుందని తిరిగి మూడోతరమైన లక్ష్మిరామానంద్‌లు నర్సంపేట కేంద్రంలో మున్సిపాలిటీ చైర్పర్సన్‌గా ఎన్నిక కావడం అభినందనీయమని ఒక వ్యవస్థలో వ్యక్తులు



సుదీర్ఘకాలం పనిచేయడం వల్ల ఫలితాలు వాటంతటవే వస్తాయన్నారు. పెండెం లక్ష్మిరామనంద్ వీరి కుటుంబం కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేసిందని ప్రజలు వారి యొక్క కుటుంబ సేవలను గుర్తించి వారికి మున్సిపల్ చైర్ పర్సన్ అవకాశమిచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా వారికి అండదండగా ఉందని నూతనంగా ఎన్నికైన వారు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండి రానున్న ఐదు సంవత్సరాలు ప్రజలకు మరింత చేరువై సేవలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సంగం మహేందర్ టౌన్ అధ్యక్షులు మిట్టపల్లి అంజయ్య, మండల అధ్యక్షులు కే గవర్ సింగ్, జన్ను శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలను చెల్లించాలి

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్ అన్నారు. మండలంలోని లింగాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎండి అబ్దుల్ సలీం పదవి విరమణ కార్యక్రమం ఆదివారం చేపట్టారు. హెచ్ఎం దంపతులకు



శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఇందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ సలీం సేవలు మరువలేనివని, ఆదర్శ ఉపాధ్యాయుడుగా ఎంతోమంది విద్యార్థులల్లో జ్ఞానాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంచారని కొనియాడారు. ఉపాధ్యాయులకు జులై 1,2023 నుండి రావాల్సిన పిఆర్సి గడువు రెండు సంవత్సరాలు దాటిందని వెంటనే ప్రభుత్వం ఉపాధ్యాయుల ఉద్యోగులకు రావలసిన పిఆర్‌సిని, పెండింగ్ డీఏ లను పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగుల హెల్త్ స్కీమును, నగదు రహిత వైద్యాన్ని, ఓ.పి సేవలను అన్ని కార్పొరేట్ పక్క రాష్ట్రాల్లో కూడా అమలయ్యేలా రూపొందించాలని కోరారు అలాగే పెన్షనర్ల బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తాటికాయల కుమార్, సి సుజన్ ప్రసాద్ రావు, ఎంఈఓ బి సరళ, టీవీ సత్యనారాయణ, పత్తి నరసింహారెడ్డి, సురేందర్, ఇంద్రకరణ్ రెడ్డి, రమణయ్య, భద్రయ్య, ఉమామహేశ్వర్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## బహుజన రాజ్యస్థాపనకు కృషి చేయాలి



**నర్సంపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

నేటి సమాజంలోనే రోజురోజుకు పెరుగుతున్న అసమానతలను అవమానాలను అరికట్టి తెలంగాణ రాష్ట్రంలోనే బహుజన రాజ్య స్థాపన కొరకు ప్రజలందరూ ముందుకు రావాలని ఆర్‌పిఐ బొజ్జతారకం రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య అన్నారు. ఆదివారం రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా బొజ్జతారకం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా శ్రీరాముల పైడి, జిల్లా ఉపాధ్యక్షులుగా కొండి రాజు, నాలిక యుగంధర్, మంచాల వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గునిగంటి రమేష్, జిల్లా కార్యదర్శిగా దొడ్డే రాజు, బుర్రి సాంబలక్ష్మి, కొండ్ర మహేందర్‌లను ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఎన్నికను ఉద్దేశించి జన్ను సాంబయ్య మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా బొజ్జ తారకం పార్టీ వరంగల్ జిల్లా కమిటీ ప్రజల మధ్యలో ఉంటూ మహాత్మ జ్యోతిరావు పూలే అంబేడ్కర్ బొజ్జతారకం ఆశయాలను సిద్ధాంతాలను ప్రజలకు అందిస్తూ ప్రతి ఒక్కరికి ఉపాధి ఉద్యోగ అవకాశాల కల్పన కొరకు సమిష్టిగా పని చేస్తూ పార్టీని ఉమ్మడి వరంగల్ జిల్లాలో విస్తృతంగా నిర్మాణం చేసి ఆర్పిఐ రాజకీయ సిద్ధాంతాలను ప్రజలకు అందించాలని పిలుపునిచ్చారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**నెక్కొండ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు వడ్డే విజేందర్ స్వర్ణలత కుమార్తె కృష్ణవేణి-అన్వేష్ గార్ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నర్సంపేట నియోజకవర్గం కోఆర్డినేటర్ తక్కళ్లపెల్లి రవీందర్ రావు, నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరన్న, మాజీ రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ సూరం రాజి రెడ్డి, మండల నాయకులు బొల్లెబోయిన విరస్వామి, గుండారపు రవీందర్ రావు, కారింగుల సురేష్ గౌడ్, మాతంగి రాజు, చంద్రుగొండ గ్రామ పార్టీ అధ్యక్షులు సిరిపోతుల సురేష్, గొల్లపల్లి ఉప సర్పంచ్ కత్తుల సదానందం, నాయకులు వడ్డే సురేష్, డాక్టర్ వెంకన్న, బక్కి శివకృష్ణ, సుంచు సుమన్, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మున్సిపాలిటి పాలక వర్గం బాధ్యతల స్వీకరణ

**పట్టణంలో భారీ ర్యాలీ**

**చైర్మన్, వైస్ చైర్మన్‌లను సన్మానించిన పలువురు**

**భూపాలపల్లి, ఫిబ్రవరి22, ప్రభాతవార్త**

భూపాలపల్లి మున్సిపాలిటి చైర్మన్‌గా బుర్ర కొంరయ్య, వైస్ చైర్మన్‌గా అంబాల శ్రీనివాస్ ఆదివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలో ఆదివారం హనుమాన్ దేవాలయం నుండి మున్సిపాలిటి వరకు భారీ ర్యాలీ నిర్వహించి పెద్ద ఎత్తున బాణసంచా పేల్చారు. ఈకార్యక్రమంకు భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు, రాష్ట్ర ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కర్ణాకర్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ర్యాలీగా వచ్చిన తర్వాత మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్, వైస్ చైర్మన్‌లు పదవి బాధ్యతలు చేపట్టగా ఎంఎల్ఏ తదితరులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పదవి బాధ్యతలు చేపట్టిన చైర్మన్ బుర్ర కొంరయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణ ప్రజల సంక్షేమం, సేవ చేయటం కోసం పనిచేస్తామని ప్రకటించారు. ఎంతో నమ్మకంతో పట్టణ ప్రజలు ఎన్నుకున్నందున వారి నమ్మకంను వమ్ముకాకుండా అభివృద్ది చేస్తామని వెల్లడించారు. పట్టణంలో మౌళిక వసతులు, రోడ్లు, తాగునీటి సరఫరా, ఇతర సమస్యలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి అభివృద్ది చేస్తామన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటిని ఆదర్శ వంతంగా తీర్చిదిద్దటం జరుగుతుందని పేర్కొన్నారు. పదవి బాధ్యతలు చేపట్టిన చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఐఎన్‌టియుసి బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్‌రెడ్డి, కేంద్ర కమిటీ నాయకులు జోగ బుచ్చయ్య, పసునూటి రాజేందర్, రత్నం సమ్మిరెడ్డి, రఘుపతిరెడ్డి, భూపాలపల్లి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంవి రావు, బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ గడపే చక్రపాణి, ప్రధాన కార్యదర్శి మండల శ్రీనివాస్ తదితరులు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ కలెక్టర్ విజయలక్ష్మి, పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, కౌన్సిలర్‌లు పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా సంతోష్‌నాయక్

**భూపాలపల్లి, ఫిబ్రవరి22, ప్రభాతవార్త**



సంత్ సేవాలాల్ మహారాజ్ భూపాలపల్లి నియోజక వర్గ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా గుగులోత్ సంతోష్‌నాయక్‌ను ఎన్నుకున్నారు. ఆదివారం భూపాలపల్లి పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287 జయంతి సందర్భంగా కమిటీని ఎన్నుకోవటం జరిగింది. ఈనెల 28న ఉదయం 11 గంటలకు పట్టణంలోని భారత్ పంక్షన్‌హాల్‌లో నిర్వహించే జయంతి నిర్వహించటం కోసం ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుగులోత్ సంతోష్‌నాయక్, ఉపాధ్యక్షులుగా నంగావత్ భాస్కర్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా అజ్మీర తిరుపతినాయక్, కోశాధికారిగా భూక్యా సురేష్‌నాయక్, మీడియా కన్వీనర్‌గా ధరావత్ ప్రభుదాస్, ప్రధాన సలహాదారులుగా ఇస్లావత్ దేవన్, గౌరవ అధ్యక్షులుగా బానోతు రాజునాయక్, అజ్మీర సమ్మయ్య, గుజురోత్ గడ్డం రాజు, ముఖ్య సలహాదారులుగా అజ్మీర జంపన్న, భూక్యా రాజునాయక్, నంగావత్ నాను, భూక్యా రాజు, అజ్మీర రాజు, సాంస్కృతిక అధ్యక్షులు బోడ రాంసింగ్, లావుడియా రఘు, ధరావత్ శారదబాయ్, ఇస్లావత్ రాజునాయక్, మహిళా విభాగం అంగోత్ సుగుణ, భూక్యా సారమ్మ, బోడ పద్మ, లావుడియా పార్వతి, అజ్మీర సునిత, లావుడియా పద్మ ఎన్నికయ్యారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన స్నేహితులు

**భూపాలపల్లి రూరల్, (గణపురం) ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**



గణపురం మండల మైలారం గ్రామానికి చెందిన తూముల కుమారస్వామి కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో చనిపోగా 2003 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన మిత్రులు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.. ఈ కార్యక్రమంలో బండ్ల శ్రీనివాస్, మాదం శరత్, దాసరపు శ్రీను,, అమృత శ్రీను, చిదుముల భాస్కర్, కూసు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయరమణారావుకు ఆత్మీయ సన్మానం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావుకి ఆత్మీయ సన్మాన మహోత్సవం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ ఉప్పు స్వరూప రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అంతకుముందు వార్డులో డాక్టర్ కేవీ రావు జ్ఞాపకార్థం నిర్మించనున్న కమాన్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. వార్డుకు వచ్చిన ఎమ్మెల్యేకు ప్రజలు, మహిళలు ఘనస్వాగతం పలకగా, కౌన్సిలర్ దంపతులు ఆయనను శాలువాతో కప్పి ఆత్మీయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నుగ్గిళ్ల మల్లయ్య, కౌన్సిలర్లు శ్రీకాంత్, కొమ్ము సుధాకర్, అమ్రేష్, ములుగూరి కమల్, గుజ్జుల కుమార్ తో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలున్నారు.



## మహాముత్తారం మండల సర్పంచ్‌ల ఫోరం ప్రధాన కార్యదర్శిగా బెల్లంకొండ సమ్మయ్య

**మహాముత్తారం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల సర్పంచ్‌ల సంఘం (ఫోరం) నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన సర్పంచ్‌ల సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. మండల సర్పంచ్‌ల ఫోరం ప్రధాన కార్యదర్శిగా బెల్లంకొండ సమ్మయ్యను, కార్యదర్శిగా రాజు నాయక్ ను ఏకగ్రీవంగా నియమించారు. మండలంలోని సర్పంచ్‌లందరి ఏకాభిప్రాయంతో వీరిని ఎంపిక చేసినట్లు ప్రకటించారు. ఈ నూతన కార్యవర్గ ఎంపికను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పక్కల సడవలి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కొండగొర్ల బాపు అధికారికంగా వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల అభివృద్ధిలో సర్పంచ్‌లందరినీ సమన్వయం చేసుకుంటూ, స్థానిక సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు బెల్లంకొండ సమ్మయ్య, రాజు నాయక్ మండల నాయకులకు, తోటి సర్పంచ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని పలువురు సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ.హెచ్.ఎస్‌లో ఉద్యోగుల వాటాపై స్పష్టత ఇవ్వాలి

**పీఆర్టీయూ టీఎస్ పునర్నిర్మాణ రాష్ట్ర కన్వీనర్ కర్రు సురేష్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

ఉద్యోగ, ఉపాధ్యాయులు కోరుకున్నట్లుగా అందరికీ ఆమోదయోగ్యమైన ఎంప్లాయి హెల్త్ స్కీం (ఈ.హెచ్.ఎస్)ను ప్రభుత్వం వెంటనే అమలు చేయా లని పీఆర్టీయూ టీ.ఎస్ పునర్నిర్మాణ రాష్ట్ర కన్వీనర్ కర్రు సురేష్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రతిపాదించిన మూలవేతనంలో 1.5 శాతం వాటా చెల్లింపు నిబంధనపై క్షేత్రస్థాయిలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని పేర్కొన్నారు. దీనికి బదులుగా అందరి నుండి సమానంగా రూ. 500 వాటా తీసుకొని, కేంద్ర ప్రభుత్వ హెల్త్ స్కీం రేట్ల ప్రకారం ఏ కార్పొరేట్ ఆసుపత్రిలోనైనా నగదు రహిత చికిత్స అందేలా చూడాలని కోరారు.

## ఘనంగా వరల్డ్ థికింగ్ డే

**భూపాలపల్లి, ఫిబ్రవరి22, ప్రభాతవార్త**



స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫౌండర్ రాబర్ట్ స్టీఫెన్ స్మిత్ బెడన్ పావెల్ జన్మదినంను పురస్కరించుకొని భూపాలపల్లి ఏరియాలో వరల్డ్ థికింగ్ దేను నిర్వహించారు. భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ భూపాలపల్లి ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏరియా ఇంచార్జీ జీఎం బిక్షమయ్య జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కౌట్ అండ్ గైడ్స్‌లో చేరటం వలన క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావన్‌కుమార్, క్లర్క్ శివ, లీడర్ శ్రీనివాసరావు, రాజమౌళి, స్వామి, తిరుపతి, సూర్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ తరగతులు

**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాత వార్త:**



మండలంలో నూతనంగా ఎన్నికైన 14 గ్రామ పంచాయితీల యొక్క 106 గ్రామ వార్డు సభ్యులకు మొగుళ్ల పల్లి రైతు వేదిక నందు నిర్వహించిన 05 రోజుల శిక్షణా తరగతులు విజయవంతంగా ముగిశాయి.యంపిడిఒ సురేందర్ గౌడ్ అధ్వర్యంలో పంచాయితీ రాజ్ చట్టం,ప్రభుత్వ పథకాల అమలు,ఆర్థిక నిర్వహణ పై సభ్యులకు పూర్తి అవగాహన కల్పించారు.ఈ శిక్షణతో గ్రామాల్లో పరిపాలన మరింత మెరుగవుతుందని, యంపిడిఒ సురేందర్ గౌడ్ తెలిపారు. అనంతరం అన్ లైన్ ద్రువికరణ పత్రాలు అందించారు.శిక్షణ లో టిఒటి నరేష్,శరత్ చంద్ర,శ్రీకాంత్ ఆపరేటర్లు సతీష్, రమేష్, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు. రెండవ బ్యాచ్ 04.03.2026 నుండి 08.03.2026 వరకు 106 మందికి శిక్షణ ఇవ్వనున్నారు.

## వెన్నం రాఘవేందర్ రెడ్డికి ముఖ్యమంత్రి ఘన నివాళి

**-కుటుంబ సభ్యులను ఓదార్చిన సీఎం రేవంత్‌రెడ్డి**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా రెడ్యాల గ్రామానికి చెందిన టిపిసిసి రాష్ట్ర మాజీ కార్యదర్శి వెంకన్న శ్రీకాంత్‌రెడ్డి, బిగ్ టివి చైర్మన్ వెన్నం విజయల తండ్రి వెన్నం రాఘవేందర్ రెడ్డి ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం వారి స్వగ్రామం రేడ్యాలకు చేరుకొని వెన్నం రాఘవేందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి దైర్యం చెప్పారు. ముఖ్యమంత్రి జిల్లాకు రానున్న నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు చేపట్టారు. ముఖ్యమంత్రి వెంట మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ వైస్‌చైర్మన్‌కు సన్మానం

బయ్యారం,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:




బయ్యారం మండలకేంద్రంలోని స్థానిక వేజెల్ల సైదులు భవన్‌లో బయ్యారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా మున్సిపల్ వైస్ చైర్మన్ సూర్గపు సోమయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా సిపిఎం ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సిపిఎం జిల్లా నాయకులు గునిగంటి రాజన్న, మందా రాజన్న, మండల కమిటీ సభ్యులు ఐదు వార్డు సభ్యులు కత్తి రమేష్‌రాజా, చంటి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సురా పానకం కోసం పక్షుల ఆరాటం

చిన్నగూడూరు,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:

చిలుక కొరికిన పండు చాలా రుచిగా ఉంటుందని పెద్దలు చెబుతుంటారు.. పండు కాకుండా చిలుక సేవించిన సురాపానకం కూడా అదే విధంగా రుచిగా ఉంటుందంటున్నారు సురా ప్రియులు. వివరాల్లోకి వెళితే.. చిన్నగూడూరు మండలంలోని జయ్యారం గ్రామంలో మధ్యాహ్నం సమయంలో చిలుకతో పాటు కాకులు తాటిచెట్టు గెల నుండి జారుతున్న నీరా త్రాగడానికి పోటీ పడుతుండడాన్ని గ్రామస్తులు ఆశ్చర్యంగా తిలకించారు. రామచిలుకలు, కాకులు కల్లు సేవిస్తున్న దృశ్యం వార్త కెమెరాకు చిక్కింది.



## వ్యక్తి ఆత్మహత్య

గార్ల,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పూమ్యతండాలో చోటుచేసుకుంది. మృతుని సోదరుడు గుగులోతు శ్రీను ఇచ్చిన పిర్యాదులో తన సోదరుడు గుగులోతు రవి(32)తన భార్య రాధతో కుటుంబ విషయంలో గొడవలు జరుగగా మృతుని భార్య రాధ తన పిల్లలతో తన పుట్టింటికి వెళ్లి తన కూతుర్ని అక్కడే రాజోలు గ్రామంలో ప్రభుత్వ స్కూల్లో చదివిస్తుండగా రవి అక్కడకు వెళ్లి కూతుర్ని ఇంటికి తీసుకొని రాగా విషయం తెలుసుకున్న రాధ పూమ్యతండాకు వచ్చి రవితో గొడవపడి కూతుర్ని తీసుకపోగా మనస్తాపం చెందిన రవి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని మరణించాడు. మృతుని సోదరుడు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.సాయికుమార్ తెలిపారు.

## గిరిజన ఆశ్రమ వసతిగృహాల తనిఖీ

**-జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి దేశిరాంనాయక్**

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మండలంలోని రెడ్యాల గిరిజన ఆశ్రమ వసతిగృహాన్ని ఆదివారం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి దేశిరాంనాయక్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆదేశాల మేరకు పక్కా ప్రణాళికతో జిల్లాలోని 19గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, 6పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్, 9గిరిజన ప్రైమరీ స్కూల్స్‌లలో మొత్తం 7044మంది విద్యార్థులు ఉండగా ప్రతి ఒక్క విద్యార్థి వ్యక్తిగతంగా, మానసికంగా దృఢంగా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. మెనూ ప్రకారం భోజనం అందించి షెడ్యుల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. పదోవ తరగతి విద్యార్థులు వందశాతం ఫలితాలు సాదించేలా ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఆయన వెంట గెజిటెడ్ హెడ్మాస్టర్ బానోత్ శకునాయక్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## సీఎం కప్ క్రీడల్లో మెరిసిన మానుకోట విద్యార్థులు

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:



రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడల్లో మహబూబాబాద్ జిల్లా విద్యార్థులు ప్రతిభ కనబరిచి మెడల్ సాదించారు. హైద్రాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన సీఎం కప్ క్రీడల్లో మహబూబాబాద్ క్రీడాకారులు కరాటే సిస్టర్స్ అకాడమి తరుపున జాహిద్ మాస్టర్, సోహ మాస్టర్, ఆయేషా మాస్టర్‌ల సారథ్యంలో క్రీడాకారులు పాల్గొని పతకాలు సాదించారు. అఫ్రాతుల్లా గోల్డ్ మెడల్, హరీష్ శంకర్ సిల్వర్, పుప్పకాయల లాస్యప్రియ సిల్వర్, బోడ ఇందు సిల్వర్, షేక్ షంసునీస బ్రోన్జ్ మెడల్స్ సాదించారు. సంబందిత పాఠశాలల యాజమాన్యం, జిల్లా ప్రముఖులు విద్యార్థులను అభినందించారు.

## మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లన్నకు సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి నూతన మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన నూగిళ్ల మల్లన్నను 5వ వార్డు కౌన్సిలర్ గుజ్జుల కుమార్ ఆదివారం చైర్మన్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా నూగిళ్ల మల్లన్నకు శాలువా కప్పి, పూలబొకే అందజేసి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. 5వ వార్డు అభివృద్ధికి సహకరిం చాలని కోరారు. బండ లింగారావు, పిడుగు సంపత్, తాటికొండ నరేష్, సతీష్, లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.




## ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

గార్ల,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:



మండలంలోని చిన్నకిష్టాపురం గ్రామ పంచాయతీ దేశ్యతండాలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని బంజారాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవ, సత్యం, సమానత్వం, సామాజిక న్యాయం అనే విలువలను బోధిస్తూ బంజారా సమాజాన్ని ఐక్యత వైపు నడిపించిన మహనీయుడు సేవాలాల్ మహరాజ్ అని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం మహిళల గౌరవానికి సాంప్రదాయాల పరిరక్షణకు వారు చేసిన కృషి ప్రజల్లోకి తీసుకెళ్లి వారి ఆశయాలను సాధించాలని, సేవాలాల్ జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగావత్ రుక్మిణిహరికిషన్‌నాయక్, గంగావత్ కిషన్‌నాయక్, గంగావత్ శ్రీనివాస్‌నాయక్, మాలోతు కౌసల్య, గంగావత్ వెన్నెల, మాన్సింగ్, బీఖ్యా, సురేష్, రాజు, భోజ్యా నాయక్, సీతారాములు, మెగ్యా, రామ్‌చంద్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అబుల్ కలాం ఆజాద్‌కు ఘన నివాళి

బయ్యారం, ఫిబ్రవరి22,ప్రభాతవార్త:

మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం మైనార్టీ నాయకులు సయ్యద్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మౌలానా మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలను కొనియాడారు. విద్యాశాఖ మంత్రిగా విద్యాభివృద్ధికి ఎంతగానో కృషిచేశారని, గ్రామస్థాయి వరకు విద్యావ్యవస్థను తీసుకెళ్లారని పేర్కొన్నారు.

## 40వసంతాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గార్ల,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:

గార్ల మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 40సంవత్సరాల క్రితం 10వ తరగతి వరకు కలసి చదువుకున్న 1985-86 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక పాఠశాలలో 40వసంతాల సమ్మేళన వేడుకను ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా నాటి గురువులు ప్రభాకర్‌రావు, నర్సయ్య, జానకి రామయ్య, కృష్ణయ్య, రామన్న, అప్పయ్య, సుశీల, సోమమ్మ, ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని కష్టసుఖాలు చెప్పుకుంటూ తీపి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పూర్వ విద్యార్థులు ప్రకాష్, మనోహర్, శ్రీనివాస్, కృష్ణ, అశోక్, వెంకటరమణ, సరోజ, రేణుకాదేవి, యాకుబ్ జానీ, ఖాదర్, కృష్ణమూర్తి, రఘునందన్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్టాపన

### పూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి ప్రభాతవార్త:





చందుర్తి మండల కేంద్రంలో ప్రజల విరాళాలతో నూతనంగా నిర్మించిన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది, ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అది శ్రీనివాస్ మాట్లాడుతూ దాతలు, గ్రామస్తుల సహాయంతో ఆలయ నిర్మాణాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు, ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చిన గ్రామపంచాయతీ పాలక వర్గం, గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న ఎన్నారైలను అభినందించారు. సనాతన ధర్మ రక్షణతో పాటు, ఆధ్యాత్మిక చింతన ను పెంపొందించేల ఆలయ నిర్మాణం చేపట్టారన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని ప్రజలు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉంటూ, రైతులకు సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు పండలన్నారు, విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంతో చందుర్తిలో పండుగ వాతావరణం నెలకొంది, ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులి సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి గ్రామ శాఖ అధ్యక్షులు దారం రామచంద్రం, నాయకులు గొట్టే ప్రభాకర్, మోతే రాములు, మోతే బాబు, బొజ్జ మల్లేశం, చిలుక భూమేష్ పోతురాజు రవి ఆలయ కమిటీ సభ్యులు కత్తి తిరుపతి పులి నారాయణ, గుగ్గిళ్ల గంగాధర్, మర్రి మల్లేశం తదితరులు పాల్గొన్నారు..

## రామారావుపల్లిలో మెగా వైద్య శిబిరం

చందుర్తి ప్రభాతవార్త:




చందుర్తి మండలం రామారావుపల్లి గ్రామంలో కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు, గ్రామ సర్పంచ్ నరాగుల వాణిగంగస్వామి ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు, ఈ మెగా వైద్య శిబిరంలో సుమారుగా 160 మందికి బిపి, జిఆర్బిఎస్, ఈసీజీ పరీక్షలను డాక్టర్ విద్యా ప్రకాష్ నిర్వహించారు, ఆరోగ్యంపై తీసుకోవలసిన సలహాలు, జాగ్రత్తలను వివరించారు, ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వాణిగంగస్వామి మాట్లాడుతూ కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వారు నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారుగ్రామంలో వైద్య శిబిరాన్ని నిర్వహించిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కొమ్మ సాగర్, సిబ్బంది కిరణ్, కరుణాకర్, దాసరి శ్రీకాంత్ గ్రామస్తులు పాల్గొ న్నారు.

## పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### -రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రుద్రంగి ప్రభాత వార్త :

పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష ్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలో లక్కాకుల ప్రసాద్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంబించారు. అనంతరం ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల దంపతులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష ్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండి నారాయణ, ఏఎంసి చెర్మెన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసి గట్ల మీనయ్య నాయకులు కొమిరె శంకర్, తర్రె లింగం, ఎర్రం గంగనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు

చందుర్తి ప్రభాతవార్త:

చందుర్తి మండలంలో ఇటీవల గెలుపొందిన గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు సోమవారం నుండి శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు చందుర్తి ఎంపీడీవో రాధ తెలిపారు. మొదటి విడతగా ఈనెల 23వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఐదు రోజులు శిక్షణ తరగతులను ఉదయం పదిగంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు చందుర్తి రైతు వేదికలో శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు, అలాగే మార్చి నాలుగవ తేదీ నుండి ఎనిమిదో తేదీ వరకు రెండో విడత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని వార్డు సభ్యులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

## గుడుంబా విక్రయిస్తున్న ఇద్దరు మహిళలపై కేసు నమోదు

గీసుగొండ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త.

గీసుగొండ మండలంలోని ఊకల్ గ్రామంలో వారి ఇంటి వద్ద గుడుంబా అమ్ముతున్నారని తెలుసుకొని ఇద్దరిని మహిళా కానిస్టేబుల్ సహాయం పట్టుకోగా వారి వద్ద2 లీటర్ల చొప్పున నిషేధిత గుడుంబా లభించగా పంచుల సమక్షంలో సీజ్ చేసి ఇద్దరు మహిళలపై కేసు నమోదు చేశారు. వివరాలలోకి వెళితే కొమ్ము రేణుక, 40సం మాదిగ వృత్తి : కూలీ , నివాసం : ఊకల్, గీసుగొండ .మొగసాని కోమల నర్సయ్య, వయస్సు :50సంః మాల, వృత్తి : కూలీ, ఊకల్, గీసుగొండ, వరంగల్ . ఇట్టి ప్రభుత్వ నిషేధిత గుడుంబాను ప్రజలు తాగి ఆరోగ్యం పాడు చేసుకుంటున్నారు. ప్రభుత్వ నిషేధిత గుడంబా ను తయారు చేసిన , విక్రయించిన గాని వారి పై చట్ట రీత్య కఠిన చర్యలు తీసుకోబడునని పీసుగొండ ఇన్స్పెక్టర్ తెలియజేశారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న రజాక్...

రుద్రంపూర్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ ఐఎన్టీయూసీ యూనియన్ నాయకులు పీవీకే 5 షాఫ్ట్ ఫిట్ కార్యదర్శి చిలుక రాజయ్య కుమారుడు డాక్టర్ హరీష్, డాక్టర్ నేహా అంజుమ్ ల వివాహము శ్రీ కనకదుర్గ టెంపుల్ వద్ద జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఐఎన్టియుసి నాయకులతో కలిసి కొత్త దంపతులకు ఆశీర్వదించడం జరిగింది.

# తొర్రూరు వార్త

## ప్రశాంతంగా ముగిసిన గురుకుల పరీక్ష

ఇనుగుర్తి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:




తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ప్రవేశాల కొరకు నిర్వహించు కామన్ ఎంట్రన్స్ పరీక్షలో భాగంగా ఆదివారం ఇనుగుర్తి బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు ప్రిన్సిపల్ జయశ్రీ తెలిపారు. వారు మాట్లాడుతూ.. పరీక్షను ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించగా.. పరీక్షకు కేటాయించిన బడిన మొత్తం సీట్లు 322 కాగా.. 293 మంది పరీక్షకు హాజరయ్యారు. 29 మంది గైర్హాజరయ్యారన్నారు. మొత్తం హాజరు అయిన విద్యార్థులు 91!!. అని ప్రకటించారు.

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లకు సన్మానం

ఇనుగుర్తి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



కేసముద్రం మునిసిపాలిటీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి తొలి చైర్మన్ మరియు వైస్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకున్న సందర్భంగా చైర్మన్ బానోత్ సునీత వెంకన్న మరియు వైస్ చైర్మన్ అల్లం రమ నాగేశ్వర్ రావులను ఆదివారం నాడు ఇనుగుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు కూరెల్లి సతీష్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కేసముద్రం పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపి కాంగ్రేస్ పార్టీకి పేరు తేవాలని, ప్రభుత్వ పరంగా ఇనుగుర్తి మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇస్లావత్ చందు, పాత తండా గ్రామ సర్పంచ్ నరేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోత్ వీరు, వార్డు సభ్యులు ఇస్లావత్ వీరు, రామకోటి, సీనియర్ నాయకులు లచ్చిరాం, మోతీరాం, నాగేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని నూకలమర్రి గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అందులో భాగంగా నూకలమర్రి గ్రామానికి చెందిన వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకుల బరుణం శ్రీనివాస్ మరియు మాజీ సర్పంచ్ పిట్టల వెంకటేష్ కుమార్ మాజీ ఎంపిటిసి బొడ్డు రాములు మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్ కుమార్ సోమినేని బాలు తదితరులు పాల్గొన్నారు

# పాడి రైతు పొట్ట కొట్టిన పగటి దొంగలు

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో శనివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పాడి రైతు తన మేకలకు, గొర్లకు మాత కోసం ప్రతి రోజు వాటిని మేపటానికి యధావిధిగా బయలుదేరి వాటిని ఓదెల నుండి పొత్కపల్లి దారిలో మారుతి ఫంక్షన్ హాల్ దాటిన తర్వాత మేకలు గొర్లు పాత మేస్తున్న వాటిని గమనించిన గుర్తుతెలియని వ్యక్తులు బైక్ మీద వచ్చి మేతకు వచ్చిన గొర్రెపోతుల ను సంచిలో వేసుకుని దొంగిలించారు ఇంత దారుణానికి ఓడిగట్టి పాడి రైతు పొట్ట కొట్టిన పగటి దొంగల ఆచూకీ తెలిసినచో కింద ఫోన్ నెంబర్ :7569398558, సంప్రదించాలని వారు కోరినారు

## సాగర్ సందర్శించిన చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్

నాగార్జునసాగర్, ప్రభాతవా ఫిబ్రవరి,22 :

నాగార్జునసాగర్ ను ఆదివారమనాడు అమ్రాబాద్ అటవీ డివిజన్ చీఫ్ కన్జర్వేటర్ సునీల్ హీరావత్ కుటుంబ సమేతంగా సందర్శించారు. సాగర్ సందర్శనలో భాగంగా బుద్ధవనాన్ని సందర్శించిన అనంతరం నాగార్జునకొండ మ్యూజియాన్ని సందర్శించారు. నాగార్జునకొండ మ్యూజియంలో భద్రపరిచిన బుద్ధ ధాతువులను దర్శించారు. అనంతరం నాగార్జున కొండపై పునర్నిర్మిత కట్టడాలైన సింహళ విహారము, మహ



స్తూపం, అశ్వమేధ యజ్ఞశాలను వీక్షించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్ధవనం, నాగార్జునకొండ చారిత్రక విశేషాలను వివరించారు.వీరితోపాటు నల్గొండ జిల్లా అటవీ శాఖ అధికారి శాంతారాం, సాగర్ ఎఫ్ డి ఓ సునీత, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గౌతమ్, సెక్షన్ ఆఫీసర్ రమేష్ తదితరులు ఉన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి ని విజయవంతం చేయండి

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22:

నేడు సోమవారం హాలియాలోని బంజారా భవన్ లో నిర్వహించే శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి బోగ్ బండారు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సాగర్ నియోజకవర్గం అధ్యక్షులు ధనవత్ భాస్కర్ నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం హాలియాలోని బంజారా భవన్ లో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రమావత్ రవి నాయక్, నియోజకవర్గం కోశాధికారి బాణావత్ సక్రు నాయక్ లతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సేవాలాల్ మహారాజు లంబాడీలకే కాక ఆయన ప్రజలందరికి ఆరాధనీయుడని నేడు నిర్వహించే జయంతి ఉత్సవాలకు



గిరిజన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జయంతి ఉత్సవాలకు ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ రామచంద్రనాయక్, బాబురావు నాయక్, ఆంగోత్ భగవాన్ నాయక్ పాల్గొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జటావత్ రవి నాయక్, అనుముల మండలం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు సప్పావత్ పాండు నాయక్, బంజారా నాయకులు బాణావతులచ్చి రామ్ నాయక్, రమావత్ భిక్ష నాయక తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్ష

పెద్దవూర ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మండల కేంద్రంలో తెలంగాణ గిరిజన గురుకుల కళాశాలలో 5వ నుండి 9వ తరగతి ప్రవేశ పరీక్ష కొరకు టీజీ సెట్ 2026 పకడ్బందీగా నిర్వహించామని ఎగ్జామ్ చీఫ్ సూపరిండెంట్ మంగ్త భూక్య తెలిపారు. పరీక్ష కేంద్రంలో 336 మంది విద్యార్థులకు 315 మంది విద్యార్థుల హాజరయ్యారు. 21 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు . ఎగ్జామ్ డిపార్మెంట్ ఆఫీసర్ రేవూరి నాగమ్మ, ఎగ్జామ్ పర్యవేక్షించారు. పరీక్ష 144 సెక్షన్ సమక్షంలో నిర్వహించారు.

## నిశ్చితార్థ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న బుసిరెడ్డి

పెద్దవూర ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఉట్లపల్లి గ్రామ వాస్తవ్యులు అయినటువంటి ఇంజ కృష్ణారెడ్డి పుష్పలతల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై నిశ్చితార్థ వేడుకలో పాల్గొని ఐశ్వర్య రెడ్డి సాయి చరణ్ రెడ్డి లను బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆశీర్వదించారు.వీరితో పాటు ఈ కార్యక్రమంలో శ్రీరాంపల్లి ఉప సర్పంచ్ గజ్జల శివారెడ్డి, కొరివేణిగూడెం మాజీ సర్పంచ్ మేరెడ్డి వెంకటరెడ్డి, రవీందర్ రెడ్డి, చంద్రారెడ్డి, శేఖర్ రెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి, అనుముల కోటేష్, బుసిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మల్లిరెడ్డి యాదగిరి రెడ్డి, వెంకటరెడ్డి, గజ్జల వినోద్ రెడ్డి, శిరసనగండ్ల మల్లికార్జున చారి, వడిత్య విజయ్, వడిత్య క్రాంతి కుమార్, అలుగుబెల్లి ఆదిరెడ్డి ఉట్లపల్లి,శ్రీనాధపురం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## సీసీ రోడ్డు పను ల ప్రారంభం

త్రిపురారం, ఫిబ్రవరి 22. ప్రభాతవార్త:.

మండలంలోని దుగ్గేపల్లి గ్రామంలో రూ 3లక్షల సీసీ రోడ్డు పనులను



ఆదివారం స్థానిక సర్పంచ్ మేకల వెంకట్ ప్రారంభించారు. జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ఉమ్మడి శ్రీనివాస్ రెడ్డి, నీలాయి గూడెం సర్పంచి వల్లి కోటి మధు తో కలిసి సీసీ రోడ్డు పనులతో పాటు రూ 10 లక్షల తో నిర్మిస్తున్న గ్రామ సమైఖ్య నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, సతీష్, సంతోష్, వెంకన్న, వెంకటయ్య తదితరులున్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ ఎం సీ కోటిరెడ్డి



గుర్రంపోడు,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :

గుర్రంపోడు మండలంలోని శాఖాజి పురం గ్రామానికి చెందిన గంగల లక్ష్మమ్మ ఒంకారం యాదవ్ కుమారుడు అనిల్ యాదవ్ పావనిల వివాహం గుడిపల్లి మండలంలోని చిలక మర్రి ప్రేమ్ గార్డెన్స్ లో ఆదివారం జరిగింది. వివాహ మహోత్సవంలో ఎమ్మెల్సీ ఎం సీ కోటిరెడ్డి పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కడారి అంజయ్య,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి,జాల మల్లేష్, కన్నె బోయిన శ్రీకాంత్ యాదవ్, శ్రీను, సురేష్, రమేష్, వెంకటయ్య, రవి,జనార్దన్, గంగుల సత్తయ్య, శీను, వెంకటాపురం ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘము రాష్ట్ర కార్యదర్శిగా వెంకటనారాయణ



నిడమనూరు ప్రభాతవార్త ఫిబ్రవరి22

నిడమనూరు మండలం సూరపల్లి గ్రామానికి చెందిన సంకురి వెంకటనారాయణ ను రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు ఆదివారం నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సంకురి వెంకటనారాయణ మాట్లాడుతూ బాధ్యత యువతకు కల్పించడం వారు అభివృద్ధి చెందడానికి అవసరమైన వనరులు మరియు అవకాశాలు ఉండేలా చూడడం ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు సంకూరివెంకట్ నారాయణఆర్ కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. వెంకట్ నారాయణకు స్నేహితులు సూరపల్లి గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి రూ.5 వేల సహాయం



మోత్కూర్, ఫిబ్రవరి 22 (ప్రభాత వార్త):

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాజన్నగూడెం గ్రామానికి చెందిన మాజీ కౌన్సిలర్ వనం స్వామి తండ్రి వనం చిన్న రాములు ఆదివారం మృతి చెందారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ లక్ష్మీనరసింహారెడ్డి, మోత్కూర్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ గడ్డం స్వప్న సోమనసయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మున్సిపాలిటీ చైర్‌పర్సన్ గడ్డం స్వప్న సోమనసయ్య తరఫున రూ.5,000లను ఆర్థిక సాయంగా కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్య శ్రీనివాస్ రెడ్డి, బొల్లెపల్లి వెంకటయ్య, బద్దం నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుండాలలో బీజేపీ ధర్నా

గుండాల ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :



కాటేపల్లి వెంకటరమణారెడ్డిపై జరిగిన దాడిని ఖండిస్తూ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో గుండాల మండల కేంద్రంలో శుక్రవారం ఆందోళన చేపట్టారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేపై దాడి జరగడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని, ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రతిపక్షాలపై దాడులు చేయడమే తెలుసునని మండిపడ్డారు.ఈ ధర్నాలో మండల పార్టీ అధ్యక్షుడు పింగళి విజయభాస్కర్ రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ మోకు దయాకర్ రెడ్డి, వెంపటి సురేష్, మండల కోశాధికారి పరమేశ్వరి, భాజపా నాయకులు ఆవుల సాయి తేజ, చుక్క నవీన్, నరసింహ, సంగీత తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో సిసి రోడ్లు ప్రారంభం



భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:

మండల పరిధిలోని శివారెడ్డి గూడెం పరిధిలోని 9వ వార్డులో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో 10 లక్షల హెచ్ఎండిఏ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం గ్రామ సర్పంచ్ బుక్క మల్లారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమంలో చినుకుల సంతోష్ యాదవ్, వారాల రామచంద్రారెడ్డి, మేకల రామకృష్ణారెడ్డి, చిరుకుల శివ యాదవ్, నారి మహేష్, బొక్క సంతోష్ రెడ్డి, జాన్ పాషా, ముదుపూడి దామోదర్ రెడ్డి, ఎర్రగోని రవి, సీత లక్ష్మయ్య, పెద్దిరెడ్డి వంశీ, పొట్ట మహేష్, తోళ్ల బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పోలీస్ క్రీడల్లో సత్తా చాటిన వరంగల్ కమిషనరేట్

**వరంగల్ క్రైం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

సైబరాబాద్ వేదిక నాల్గవ రాష్ట్ర పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో వరంగల్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులు వివిధ క్రీడల్లో అద్భుతమైన ఆట తీరు ప్రదర్శించి ఈ క్రీడల్లో తమ సత్తాను చాటారు. ఆరురోజుల పాటు జరిగిన ఈ క్రీడలు శనివారం రాత్రి ముగిసాయి. ఈ క్రీడల్లో వరంగల్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులు మొత్తం 86 పతకాలను సాధించి పటకాల పట్టీకలో మూడవ స్థానంలో నిలిచారు. సాధించిన పతకాల్లో 12 స్వర్ణాలు, 25 రజితాలు, 49 కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. ఈ క్రీడల్లో వరంగల్ కమిషనరేట్ క్రీడాకారులు ప్రధానంగా అర్చరీ క్రీడలో అత్యధికంగా ఐదు బంగారు పతకాలతో సహా మొత్తం 13 పతకాలను సాధించి అర్చరీ క్రీడలో తిరుగులేని ప్రదర్శన కనబరిచారు. ఇతర క్రీడల



విషయంలో ఇదే రీతిలో వరంగల్ క్రీడాకారులు అద్భుత ప్రదర్శన చేసారు. జూడో క్రీడలో వరంగల్ కమిషనరేట్ క్రీడాకారులు నాలుగు రజితా పతకాలను సాధించి జూడో చాంఫియన్ షిప్ రన్నరప్‌గా ముఖ్య అతిథుల చేతుల మీదుగా ట్రోఫిని అందుకున్నారు. ఇదే రీతిలో బాక్సింగ్, ఆర్మ్స్ రెజ్లింగ్, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, అథ్లెటిక్స్, బ్యాట్మెంటెన్, టగ్ ఆఫ్ వార్‌లో, సైకిలింగ్, స్విమ్మింగ్, హాకీ విభాగాల్లో గతంలో కన్నా మెరుగైన ఆట తీరు చూపించారు. ప్రధానంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సైతం కాంస్య పతకాన్ని సాధించడం విశేషం. పోలీస్ చరిత్రలో ఎన్నడూ ఫుట్‌బాల్ క్రీడలో పతకం సాధించని వరంగల్ కమిషనరేట్ ఈ క్రీడల్లో కాంస్య పతకాన్ని సాధించి క్రీడాకారుల్లో జోష్‌ను నింపారు. ముఖ్యంగా ఈ క్రీడల్లో అత్యధికంగా పతకాలను సాధించడానికి వరంగల్ పోలీస్ కమిషనర్ క్రీడాకారులను అందించిన ప్రోత్సహమే ప్రధాన కారణంగా క్రీడాకారులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు.

# కాటారంలో ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్ష

**319 మంది విద్యార్థులు హాజరు..**

**విద్యార్థులకు పులిహోర ప్యాకెట్ల పంపిణీ..**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో**

**ఉత్సాహంగా గురుకుల సెట్2026**

**కాటారం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని స్థానిక గిరిజన గురుకుల బాలుర కళాశాలలో ఆదివారం తెలంగాణ గురుకులాల ప్రవేశ పరీక్ష అత్యంత ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్షకు సంబంధించి మొత్తం





338 మంది విద్యార్థులను కేటాయించగా, వారిలో 319 మంది హాజరయ్యారు. 19 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ (ప్రిన్సిపాల్) ఆసనాడ మాధవి, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ బంద్యాల రాజశ్రీ, అబ్జర్వర్ (ఆర్.సి.ఓ) టి. హరిసింగ్ సంయుక్త ప్రకటనలో వెల్లడించారు. పరీక్షా కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థుల పట్ల కళాశాల యాజమాన్యం మానవత్వాన్ని చాటుకుంది. పరీక్ష ముగిసిన అనంతరం విద్యార్థుల కోసం ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, డిప్యూటీ వార్డెన్ రాజబాబు ఆధ్వర్యంలో పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు పి.డి. మహేందర్, పి.ఇ.టి. శ్రీనివాస్ తదితరులు పాల్గొని విద్యార్థులకు సేవలందించారు. అధికారుల సమన్వయంతో పరీక్ష సజావుగా సాగడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# వ్యవసాయ యాంత్రీకరణ పథకం సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



50శాతం రాయితీతో రైతులకు వ్యవసాయ యంత్ర పరికరములు జిల్లాలో అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదివారం ఒకప్రకటన ద్వారా తెలిపారు. ఎస్ఎంఏఎం పథకంలో భాగంగా జనగామ జిల్లాకు 2025-26 సంవత్సరానికి గాను 2.73కోట్ల బడ్జెట్ కేటాయించగా ఈపథకంలో బ్యాటరీ పంపులు, తైవాన్ పంపులు, రోటవేటర్లు, విత్తనాలు నాటేమిషన్లు, కేజీవీల్స్, కలుపు తీసేయంత్రాలు, గడ్డికట్టె యంత్రాలు, డ్రోన్లు, ట్రాక్టర్లు, నాగలి, పవర్ టిల్లర్ పరికరాలు మంజూరయ్యాయన్నారు రైతులకు నచ్చిన పరికరాన్ని ఎన్నుకొని సంబంధిత కంపెనీలకు రాయితీ పోను మిగతా డబ్బులు డీడీలు చెల్లించాల్సి ఉంటుందన్నారు సంబంధిత వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు కు దరఖాస్తులు ఇచ్చిన యెడల లక్ష లోపు ధర ఉన్న పరికరాలను మండల కమిటీ, లక్ష కన్నా ఎక్కువ విలువ గల పరికరాలను జిల్లా కమిటీ ద్వారా లబ్దిదారుల ఎంపిక చేయాల్సి ఉంటుందన్నారు.

# సమాజం చరిత్రపై ఆధారపడి ఉంది

**-కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి**

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**

సమాజం చరిత్రపై ఆధారపడి ఉందని, విలువలను మనం చరిత్ర నుంచే గ్రహించాలని, మనకు మార్గదర్శనం చేసేది చరిత్రే" అని కాకతీయ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం విశ్వవిద్యాలయ హ్యూమానిటీస్ బిల్డింగ్ సెమినార్ హాల్‌లో, యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్ అధ్యక్షతన జరిగిన రెండు రోజుల తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్ 9వ వార్షిక సమావేశం" ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగించారు. చరిత్రకు అనేక సజీవ సాక్ష్యాలు ఉన్నాయని, వాటిని వెలికితీసి ప్రాచుర్యంలోకి తీసుకురావడం ద్వారా నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. చరిత్రద్వారా ఆనాటి జీవన విధానం, ప్రజల సంస్కృతి, వారసత్వం గురించి అవగాహన పొందవచ్చని తెలిపారు. తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్ జనరల్ ప్రెసిడెంట్ ఆచార్య ఈ. సుధారాణి మాట్లాడుతూ, నిజమైన చరిత్రను వెలికితీయాలని విద్యార్థులను కోరారు. తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అంకం జయప్రకాశ్ మాట్లాడుతూ, ఈ సమావేశంలో 105పరిశోధన పత్రాలు సమర్పించబడ్డాయని, 3స్మారక ఉపన్యాసాలు, 5సాంకేతిక సమావేశాలు నిర్వహించబడినట్లు తెలిపారు. విభాగాధిపతి డాక్టర్ చిలువేరు రాజ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య వెంకట్రాజం, ఆచార్య కే.విజయబాబు, ఆచార్య వరలక్ష్మి, డాక్టర్ గాజుల దయాకర్, డాక్టర్ బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి

**- ప్రతీ రైతుకు ప్రత్యేకమైన యూనిక్ ఐడీ**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామ టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**



ప్రతీరైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసి, తనప్రత్యేక ఫార్మర్ రిజిస్ట్రీ ఐడీని పొందాలని ఫార్మర్ రిజిస్ట్రేషన్ లేకుండా భవిష్యత్తులో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడం సాధ్యంకాదని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదివారం ఒకప్రకటన ద్వారా స్పష్టం చేశారు. ఫార్మర్ రిజిస్ట్రీ ఐడీ అనేది ఆధార్‌కార్డు మాదిరిగా ప్రతి రైతుకు ప్రత్యేకమైన యూనిక్ ఐడీ అని, ఈఐడీ ద్వారా రైతు భూముల పూర్తివివరాలు సమగ్రంగా నమోదు అవుతాయన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత, అర్హుల గుర్తింపు, నేరుగా లబ్ధిబదిలీ సులభతరం అవుతుందన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ ద్వారా రైతుబంధు, ఎరువుల సరఫరా, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, వ్యవసాయ యాంత్రీకరణ పథకాలు, సబ్సిడీ విత్తనాలు, పంట ప్రదర్శనలు, పంట ఉత్పత్తుల కొనుగోలు పథకాలు అనుసంధానం ఉంటాయని, వాటితో పాటుగా ఇతర వ్యవసాయ సంబంధిత పథకాలు వర్తిస్తాయని తెలిపారు. ప్రతీ రైతు వెంటనే ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసి తన యూనిక్ ఐడీని పొందాలన్నారు. ఇంకా నమోదు చేయని రైతులు ఈ విషయాలను గమనించాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి మరిన్ని వివరాలకోసం నమోదు ప్రక్రియ పూర్తిచేయుటకు, మీ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి, పంచాయతీ కార్యదర్శి, గ్రామ వ్యవసాయ సిబ్బంది, లేదా మండల వ్యవసాయ అధికారులను సంప్రదించవచ్చునన్నారు.

# ప్రపంచ భాషలకన్నా తెలుగుభాష గొప్పది

**- ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి**

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**

ప్రపంచ భాషలకన్నా తెలుగు భాష గొప్పది" అని ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి పేర్కొన్నారు. కాకతీయ యూనివర్సిటీ స్వర్ణోత్సవ సంబరాల సందర్భంగా విశ్వవిద్యాలయ తెలుగు విభాగం, వరంగల్ కాకతీయ పద్య కవితా వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నుంచి 24 తేదీల మధ్య నిర్వహిస్తున్న 3రోజుల ప్రారంభ కార్యక్రమం విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో నిర్వహించిన 3 రోజుల చేపురి శ్రీరామ్ శతావధానం" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు. తెలుగు భాషకు మాత్రమే అవధాన ప్రక్రియ వంటి విశిష్ట సాహిత్య సంప్రదాయం ఉన్నదని ఆయన తెలిపారు. తెలుగుభాష స్థాయిని తగ్గించకుండా, దానిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. భాషపై విద్యార్థుల ప్రభావం అధికంగా ఉంటుందని, తెలుగుబోధన ద్వారా మానసిక పరిపక్వత పెంపొందుతుందని పేర్కొన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం మాట్లాడుతూ అవధాన ప్రక్రియ గతంలో విశేష ప్రాచుర్యం పొందిందని తెలిపారు. ఆచార్య మామిడాల ఇస్తారి మాట్లాడుతూ తెలుగుభాష వర్ణమాల వైభవాన్ని వివరించారు. కేయు ఈసీ మెంబర్ డాక్టర్ చిర్రారాజు మాట్లాడుతూ కృత్రిమ మేధస్సుయుగంలో శతావధానం వంటి ఏకాగ్రతను పెంపొందించే కార్యక్రమాలు అత్యంత అవసరమని తెలిపారు. గిరిజా మనోహర్‌బాబు, మరుమాముల దత్తాత్రేయ శర్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ లింగయ్య, డాక్టర్ కర్రే సదాశివ్ అధ్యాపకులతో పాటు వందమందికి పైగా పృచ్ఛకులు సాహిత్య అభిమానులు, విద్యార్థులు, అతిథులు పాల్గొన్నారు.

